


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు 16


# నగరంలో 6 ఎస్టీపీల ప్రారంభం

## మరో 39 కొత్త ఎస్టీపీలకు శంకుస్థాపన చేసిన సీఎం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహా నగరంలో వంద శాతం మురుగు నీరు శుద్ధి చేసే లక్ష్యంతో చేపట్టిన ఎస్టీపీల ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అంబర్ పేట్ తో పాటు మరో 5 ఎస్టీపీలను మురుగు నీటి శుద్ధి కేంద్రాలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. వీటితో పాటు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 39 ప్రాంతాల్లో ఉన్న స్థానిక సంస్థల, గ్రామాల్లో ఎస్టీపీలు నిర్మించడానికి 972 ఎమ్మెల్డీల సామర్థ్యం గల మొత్తం 39 ఎస్టీపీలకు శంకుస్థాపన చేసారు. జలమండలి ప్రధాన నగరం, జిహెచ్ఎంసి పరిధి సర్కిళ్లు మరియు ఓఆర్ఆర్ పరిధిలోని యుఎల్బిలకు తాగునీటి మిగతా 3లో

# కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా




### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మేజర్ న్యూస్ : చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారుతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిక్షపతి గారు, ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, కోశాధికారి తాళ్ళ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు సుధన్ రెడ్డి, కాలనీ వాసులు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు

**చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దేవీ శరన్నవరాత్రులు, విజయదశమి జరుపుకుంటాము : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో దేవీ నవరాత్రులలో భాగంగా ఆదివారం ఆయన పలు దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బేగంపేట లోని కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ను సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ టి. మహేశ్వరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీహరి, నరేందర్, శేఖర్, నాగరాజు, ఆరీఫ్, ఆలయ నిర్వాహకులు సుభాష్ తదితరులు ఉన్నారు.

**రాంగోపాల్ పేటలి లో....** రాంగోపాల్ పేట డివిజన్ లోని ప్రముఖ దేవాలయం శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పండితులు ఎమ్మెల్యే కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం నవరాత్రుల మండపాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న చండీహోమం లో పాల్గొన్నారు. తదనంతరం మహంకాళి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, ఆలయ ఈ ఓ మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగులు, గణేష్, రాంమోహన్ యాదవ్, సతీష్, అనురాగ్, మహేందర్, చంద్రప్రకాష్ తదితరులు ఉన్నారు.

**బన్సీలాల్ పేటలి లో....** బన్సీలాల్ పేట లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద గల ఆటోస్టాండ్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం మెట్లబావి సమీపంలో గల ఎర్ర పోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం బండ మైసమ్మ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మిగతా 3లో

## రవీంద్రభారతిలో అంగరంగ వైభవంగా
## ఎనిమిదవ రోజు బతుకమ్మ వేడుకలు

**బతుకమ్మ ఆడి పాడిన ఇతర రాష్ట్రాల మహిళలు**



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28:తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఎనిమిదవ రోజు బతుకమ్మ వేడుకలు అంగరగ వైభవంగా, సందడి-సంబరాల నడుమ ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను అఖిల భారత విశ్వకర్మ మహాసభ సమగ్రంగా నిర్వహించడం మిగతా 2లో

# పురానాపూల్ మూసినదిలో వరద భీభత్సవం....నీట మునిగిన దేవాలయాలు....బైపాస్ రోడ్డు

## ఆదివారం మూసినదిలో తగ్గుముఖం పట్టిన వరదనీటి ప్రవాహం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మాన్‌సాగర్,హిమాయత్‌సాగర్‌లోగల రిజర్వాయర్లవద్ద అక్కడి అధికారులు శుక్రవారం 10 గేట్లను ఏత్తివేయడంతో, ఒక్కసారిగా మూసినదిలో వరద నీరు తాండవించింది. దీంతో మూసినది తీరంకు అనుకునిఉన్న పలు దేవాలయాలు, గుడిసెలు,ఇళ్లు, చిన్నపాటి వ్యాపార దుకాణాలు వరదనీటిలో మునిగిపోయాయి. పలు ఇళ్లు నీట మునిగినాయి. అంతేగాక పలు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పురానాపూల్ బైపాస్ రోడ్డును శుక్రవారం సాయంత్రమే కుల్సుంపురా పోలీసులు,ట్రాఫిక్ పోలీసులు మూసివేసి,అక్కడే పోలీస్ పికెట్‌ను ఏర్పాటుచేసి, ఈ రోడ్డువద్దకు ఏవరు లోపలికి వెళ్ళకుండా తగిన బందోబస్తును నిర్వహించారు. అంతేగాక ఇమ్లీబన్ బస్ స్టేషన్‌లో అయితే శుక్రవారం రాత్రి 8.00 గంటల సమయంలోనే సి.బి.ఎస్.కు ఏదురుగానున్న బస్‌స్టేషన్ ప్రధాన మార్గం బ్రిడ్జికి వరదనీరు చేరుకుని,ప్రవహించాయి. శనివారం ఉదయంమాత్రం దారుషిఫా రోడ్డులోగల ఇమ్లీబన్ బస్ స్టేషన్‌లోగల ప్లాట్ ఫామ్‌లోకి భారీగా వరదనీరు చేరడంతో ఒక్కసారిగా బస్ స్టేషన్‌లోకి ఆర్టీసి బస్సుల రాకపోకలు నిలిచిపోవడంతో, ప్రయాణికులు దారుషిఫా ప్రధాన రోడ్డుమీదే నిలబడ్డారు. ఇదిలా ఉండగా ముందు జాగ్రత్త చర్యగా డి.ఆర్.ఎఫ్. హైడ్రా సిబ్బంది,గజ ఈతగాళ్లు అక్కడే ఉండి,ప్రయాణికులకు తమవంతు సహాయం అందించి, వారిని సురక్షితంగా బస్‌స్టేషన్ ప్లాట్ ఫామ్‌నుంచి బయటికి తీసుకువచ్చారు. పురానాపూల్ వద్ద గల ఓ ఆలయ పూజారిని హైడ్రా,డి.ఆర్.ఎఫ్. సిబ్బంది క్రేన్ సహాయంతో సురక్షితంగా వరదనీటినుంచి కాపాడారు. చాదర్‌ఘాట్‌లోని మూసారాంబాగ్ బ్రిడ్జి అయితే శుక్రవారమే వరదనీటిలో కూరుకుపోవడంతో, ఈ మార్గంలో రాకపోకలన్ని నిలిపివేశారు. మొత్తానికి వరదనీటివల్ల మూసినది తీరంకు అనుకుని ఉండె మూసినది తీర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. మూసినదిలో వరదనీరు భారీగా చేరడంతో, ఒక్కసారిగా స్థానిక ప్రజలు,వాహనాదారులు వరదనీటి ప్రవాహన్ని తమ సెల్‌ఫోన్లలో బంధించారు. నగరాన్ని నిండా ముంచిన వరదలవల్ల నగరంలో జనజీవనం అస్థవ్యస్తంగా మారడమేగాక, నగర రోడ్లు అధ్వాన్నంగా మారడంతో,వాహనాదారులు ముప్పుతిప్పలకు గురిఅయ్యారు. వరదవల్ల స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులు,ట్రాఫిక్ పోలీసులుకూడ వరదనీటిలో విధులు నిర్వహిస్తున్న బల్దియా,హైడ్రా, డి.ఆర్.ఎఫ్.సిబ్బందికి అండగా నిలిచి, రోడ్లమీద వర్షపునీరు నిల్వకుండ,సకాలంలో వరదనీటిని తొలగించడంలో తమవంతు కృషి చేశారు.

**ఆదివారం మూసి నదిలో తగ్గుముఖం పట్టిన వరదనీటి ప్రవాహం.....**

శుక్రవారంనుంచి శనివారం అర్థరాత్రివరకు మూసినది తన ప్రతాపం చూపడంతో జంటనగరంతోపాటు పలు ప్రాంతాల్లో ఆపార ఆస్తినష్టం సంభవించింది. అంతేగాక నగరవాసులను భయభ్రాంతులకు గురిచేసింది. ముందస్తుగా బల్దియా,హైడ్రా,రెవెన్యూ,పోలీసు, ట్రాఫిక్,డి.ఆర్.ఎఫ్.,విద్యుత్, జలమండలి అధికార,సిబ్బంది స్పందించడంతో పెద్ద ముప్పు తప్పింది. నగరవాసులను హడలెత్తించిన వరద,ఒక్కసారిగా ఆదివారం ఉదయంనుంచి కాస్త తగ్గుముఖం పట్టడం,మూసినదిలో వరదనీటి ప్రవాహంకూడ తగ్గుముఖం పట్టడం,దీనికితోడు సూర్య భగవానుడుకూడ కనికరించడంతో నగరవాసులు ఊపిరిపీల్చుకున్నారు. అసలే ఓవైపు.... దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు,మరోవైపు.... దసరా పండుగ షాప్పింగ్ కొనసాగుతున్న సమయంలో రెండు రోజులు వరదలు నగరవాసులను తీవ్ర భయభ్రాంతులకు గురిచేశాయి. అయినప్పటికి,మూసినది పరివాహాక,తీర ప్రాంతాలతోపాటు లోతట్టు ప్రాంతాల ప్రజలుమాత్రం వరద నీటివల్ల భారీగా నష్టపోయారు. వారు దసరా పండుగనుకూడ చేసుకోలేని దుస్థితి నెలకుంది. వరుణ దేవుడు గత 15 రోజులుగా నగరవాసులను ముప్పుతిప్పలకు గురిచేస్తూనే, ఒక్కసారిగా శుక్ర,శనివారంమాత్రం నగరవాసులమీద తీవ్ర ప్రతాపం చూయించి,కాస్త వరుణ దేవుడు శాంతించడంతో నగరవాసులందరు ఆదివారం ఊపిరిపీల్చుకున్నారు. అయినా వరదవల్ల రోడ్లు అధ్వాన్నంగా మారి,లోతట్టు ప్రాంతాలు ఇంకా చిత్తడిలోనే దర్శనమిస్తున్నాయి. వరద బాధిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు పున రుద్ధరణ పనులను శరవే గంగా చేపట్టవల్సి ఉంది.

# రవీంద్రభారతిలో అంగరంగ వైభవంగా ఎనిమిదవ రోజు బతుకమ్మ వేడుకలు





**మొదటి పేజి తరువాయి :** ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూల వన్నెలతో కళకళలాడే బతుకమ్మల చుట్టూ మహిళలు ఆనందంగా ఆడిపాడి వేడుకలకు మరింత శోభ తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సాంప్రదాయ బతుకమ్మ పాటల సవ్వడులు, జానపద గీతాలు, నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిని పండుగ వాతావరణంతో నింపేశాయి.ముఖ్య అతిథిగా హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాలు, ఆచారాలు, ఆత్మీయతకు ప్రతిబింబమని అన్నారు. మహిళల సమిష్టి ఉత్సాహంతో జరిగే ఈ పండుగ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతను చాటుతుందని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో క్లిక్ సంస్థ ప్రతినిధులు, అలాగే కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల మహిళలు కూడా పాల్గొని బతుకమ్మ ఆడటం విశేషం. ఇతర రాష్ట్రాల మహిళల భాగస్వామ్యం వేదికను అంతర్జాతీయ సాంస్కృతిక సమైక్యతకు ప్రతీకగా నిలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిధులు మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలు సరిహద్దులు దాటి తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయని తెలిపారు. కళాకారులు, సాహితీవేత్తలు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, విశ్వకర్మ మహాసభ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర బి.సి. కమీషన్ భవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన చైర్మన్ జి. నిరంజన్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఖైరతాబాద్‌లోని బి.సి. భవన్‌లో శనివారం కొండా లక్ష్మణ్ బాపూ జయంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి బి.సి. కమీషన్ చైర్మన్ జి. నిరంజన్, కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తన జీవితకాలం న్యాయంకోసం పోరాడిన మహానీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీఅని ,ఆయన జీవితం ఎంతో స్ఫూర్తిదాయకంఅని జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని,డి.ఆర్.ఓ. వెంకటాచారి,జిల్లా బి.సి. సంక్షేమ అధికారి జి. ఆశన్న,ఏస్సీ కార్పొరేషన్ ఈ.డి. డా. రమేష్, సి.పి.ఓ. డా. ఎన్.సురేందర్, లా ఆఫీసర్ శ్రీధర్, ఎస్.ఈ.ఎం. జ్యోతి, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి (ఏ) లకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ ( ఏ )జాబితాకు ప్రస్తుతం ఉన్న 7 శాతం రిజర్వేషన్లను, జనాభాకు అనుగుణంగా 12 శాతం చేయాలని తెలంగాణ బీసీ (ఏ) కులాల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం భాగయ్య అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెస్ నరహరి, గౌరవ అధ్యక్షుడు గడప శ్రీహరి, అధికార ప్రతినిధి కంటే రామచంద్రరావు, కోశాధికారి అంబటి సుధాకర్, లీగల్ అడ్వైజర్ రామానందరావు లతో కలిసి ప్రొఫెసర్ మాట్లాడారు. బీసీ (ఏ) జాబితాలో 73 కులాలను చేర్చడంతో రాజకీయ, విద్య, ఉద్యోగ హక్కులలో న్యాయం జరగడం లేదని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న 42 శాతం రిజర్వేషన్లలో సైతం తమకు 12 శాతం ఇవ్వాలని కోరారు. అడగని ఆరు శాతం ఉన్న అగ్రకులాలకు , ఈడబ్ల్యూఎస్ పేరిట పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని చెప్పారు. అడుగుతున్న తమకు న్యాయం చేయకపోవడం దురదృష్టకరమన్నారు. బీసీ (ఏ) కులాలను పార్టీలు గుర్తించకపోవడం సిగ్గుచేటు అన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు సమానంగా దక్కాలన్నారు. స్థానికేతురులను బీసీ (ఏ) జాబితాలో కలిపి తమ గొంతులు కోయొద్దని ఆవేదన చెందారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ కులాలకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అమ్మవారి ఆశీస్సులతో చెడుపై మంచి విజయం సాధించాలి

### రవి ప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బౌద్ధనగర్‌లోని పలు అమ్మవారి మండపాలను సందర్శించి పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్, దత్తు, రూప్ సాయి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపుకునే వరల్డ్ హార్ట్ డే సందర్భంగా,మెడికవర్ హాస్పిటల్ హైటెక్ సిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ మెడికవర్ హాస్పిటల్ హైటెక్ సిటీ నుండి ప్రారంభమై, నీయోపోలిస్ కోకాపేట వరకు కొనసాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి కె. చంద్రశేఖర్ రెడ్డి హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. శరత్ రెడ్డి మాట్లాడుతూ:"గుండె జబ్బులు నేటి సమాజంలో వేగంగా పెరుగుతున్నాయి.క్రమం తప్పని వ్యాయామం, సమతుల ఆహారం, ఆరోగ్య పరీక్షల ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ప్రజల్లో గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచడమే ఈ బైక్ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం" అని తెలిపారు.అదనంగా, వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రజల కోసం మెడికవర్ హాస్పిటల్స్ ప్రత్యేకంగా రూ.999 హెల్త్ చెకప్ ప్యాకేజ్ను ప్రకటించింది. ఈ ప్యాకేజీ లో ఈసిజి,2డి ఈచొ ,టిఎమ్టి, లిపిడ్ ప్రొఫైల్, క్రియేటినిన్,(రాండమ్ బ్లడ్ షుగర్) కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ వంటి సేవలు ఉంటాయి.ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ డెగ్లూర్కర్ సెంటర్ హెడ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో రాష్ట్ర అధ్యక్షులు సమీక్షా సమావేశం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు అధ్యక్షతన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పర్యవేక్షణలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో ఆదివారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, పలు డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు మాట్లాడుతూ %-% ప్రజల సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వడం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించడం ప్రతి కార్పొరేటర్ ప్రధాన కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉండి, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కార్పొరేటర్లు తమ విభాగాల్లో ప్రజల ఆరోగ్యం, మౌలిక వసతులు, శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజల్లో అవగాహన పెంచాలని ఆయన అన్నారు. సమష్టిగా కృషి చేసి ప్రజా ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా కార్పొరేటర్లు తమ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు ప్రతీ ఒక్కరికి చేరేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పేద ప్రజలకు అందుబాటులో వైద్య సదుపాయాలు, తాగునీరు, మురుగు నీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలతో ప్రత్యక్ష సంప్రదింపులు కొనసాగిస్తూ వారానికి ఒకసారి విభాగ స్థాయి సమీక్షలు నిర్వహించాలన్నారు. పార్టీ బలపరచడం లో, ప్రజా సేవల్లో కార్పొరేటర్లు ముందుండాలని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రతి డివిజన్ ప్రజల సమస్యలు ఒకటే కాబట్టి, సమష్టిగా కలిసి పని చేస్తే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని ఆయన చెప్పారు.

# ఓల్డ్ సుల్తాన్ నగర్ అధ్యక్ష్యునిగా రాజేష్ కుమార్ గెలుపు



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. డివిజన్ పరిధిలోని ఓల్డ్ సుల్తాన్‌నగర్ బస్తీ ఎన్నికల్లో ఏ.రాజేష్ కుమార్ విజయం సాధించారు. ఎన్నికల అధికారిగా వ్యవరించిన పోతరాజు నర్సింగ్ మాట్లాడుతూ ఆదివారం జరిగిన ఎన్నికల్లో 5 మంది పోటీ పడగా 5 ఓట్ల అధిక్యంతో రాజేష్ గెలుపొందినట్లు తెలుపుతూ అతనికి నియామక పత్రాన్ని అందజేశారు. 142 ఓట్లలో 2 చెల్లనవి కాగ 139 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు ఇందులో రాజేష్ 42 ఓట్లు సాధించి విజయాన్ని సొంతం చేసుకున్నారని పోతరాజు నర్సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో వినయ్ కుమార్, శ్రీనివాస్, సత్యనారాయణ, చంద్రశేఖర్, ఏ.శ్రీనివాస్, శివకుమార్, నిఖిల్, నవీన్ కుమార్, ఎం.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో 6 ఎస్టీపీల ప్రారంభం



**మొదటి పేజి తరువాయి :**సరఫరా మరియు మురుగు శుద్ధి సదుపాయాలను 1450 చ.కి.మీ. పరిధిలో నిర్వహిస్తోంది. **సీవరేజ్ వ్యవస్థ:** ప్రస్తుతం జలమండలి, జిహెచ్ఎంసి ప్రధాన నగరంలోని మరియు పరిసర సర్కిళ్లలోని సీవరేజ్ వ్యవస్థను పర్యవేక్షిస్తోంది. సీవరేజ్ పైప్‌లైన్ నెట్‌వర్క్ పొడవు: 10,753 కి.మీ. మన్‌హోల్స్ సంఖ్య: 6.14 లక్షలు పాత 25 ఎస్టీపీలు (2008-09) సామర్థ్యం: 772 %మీణ GHMCలో మురుగు ఉత్పత్తి: 1950 ఎంఎల్‌డి GHMCలో 20 ఎస్టీపీలు (2022%-%25): మొత్తం సామర్థ్యం 1106 ఎంఎల్ డి హైదరాబాద్‌లో 100% మురుగు శుద్ధి కోసం 20 ఎస్టీపీలు (1106 ఎంఎల్డి ) నిర్మాణం చేపట్టారు. వీటిలో 2 ఎస్టీపీలు (22 ఎం ఎల్ డి ) నవంబర్ 2023లో పూర్తి అయ్యాయి. డిసెంబర్ 2023 తరువాత మరో 15 ఎస్టీపీలు (970.5 ఎంఎల్డి ) పూర్తి చేసి ప్రారంభించారు. పాత 772 ఎంఎల్డి ం కొత్త ఎస్టీపీలు కలిపి మొత్తం 42 ఎస్టీపీలు (1764.8ఎంఎల్డి) అందుబాటులో ఉన్నాయి. 2025 అక్టోబర్ నాటికి మరో 3 ఎస్టీపీలు (113.5 ఎంఎల్డి) పూర్తవుతాయి. మొత్తం 45 ఎస్టీపీలు (1878 ఎంఎల్డి) అవుతాయి. ఇవన్నీ పూర్తయిన తర్వాత జిహెచ్ఎంసి పరిధిలో 100% మురుగు శుద్ధి సాధ్యమవుతుంది. ఓ ఆర్ ఆర్ పరిధిలోని యుఎల్ బి ల కోసం 39 కొత్త ఎస్టీపీలు (ప్రస్తుతం శంకుస్థాపన కార్యక్రమం)లి

మాస్టర్ ప్లాన్ ప్రకారం, 2021లో మురుగు ఉత్పత్తి 1950 ఎంఎల్డి కాగా, 2036 నాటికి 2800 ఎంఎల్డి కు పెరుగుతుంది.

మూసీ నది మరియు చెరువుల్లో కాలుష్యం నివారించేందుకు, అమృత్ -2.0 కింద 39 ఎస్టీపీలు (972 ఎంఎల్డి ) మంజూరు అయ్యాయి.

ఇవి 2026 నాటికి పూర్తవుతాయి. అమృత్ -2.0లో భాగంగా ?3849.10 కోట్లు వ్యయంతో 39 ఎస్టీపీలు (972 ఎంఎల్డి ) ప్రతిపాదించబడి, నిర్మాణ దశలో ఉన్నాయి. ఇవి ఓ ఆర్ ఆర్ పరిధిలోని మురుగు శుద్ధికి ఉపయోగపడతాయి. దీంతో మొత్తం 2850 ఎం ఎల్ డి సామర్థ్యం లభిస్తుంది. ఇది 2036 వరకూ అవసరాలను తీర్చగలదు. మూసీ నది వెంబడి ట్రంక్ లైన్లు వేసి మురుగు ప్రవాహాన్ని ఆపడానికి డిపిఆర్ సిద్ధమై ఉంది. అంచనా వ్యయం ?4700 కోట్లు. TCUR పరిధిలో 2036 నాటికి 100% మలినజల శుద్ధి లక్ష్యంగా ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది. **మూసీ నది వెంబడి ఎస్టీపీలు**

ఎన్ఆర్సిడి పేస్ %-× (2008-%09): 592 ఎంఎల్డి , అంబర్‌పేట్ - 339 ఎంఎల్డి , నాగోల్ - 172 ఎంఎల్డి, నల్లచెరువు - 30 ఎంఎల్డి

అత్తాపూర్ - 51 ఎంఎల్డి

**2024%-%25లో నిర్మాణం చేపట్టిన ఉన్న ఎస్టీపీలు: 723 ఎంఎల్డి**

అంబర్‌పేట్ - 212.5 ఎంఎల్డి, నాగోల్ - 320 ఎంఎల్డి, నల్లచెరువు - 86.5 ఎంఎల్డి, అత్తాపూర్-1- 64 ఎంఎల్డి, అత్తాపూర్-2 - 40 ఎంఎల్డి

**మూసీ పరిధిలో**

మొత్తం సామర్థ్యం (ప్రస్తుతం): 1315 ఎంఎల్డి , కొత్త ఎస్టీపీలు (ప్రతిపాదనలో): 234 ఎంఎల్డి, నర్సింగీ, సంగం బాపూఘాట్, హైదర్‌శకోట, నల్లచెరువు, పీర్జాదిగూడ, కొర్రేముల ,2027 నాటికి మూసీ వెంబడి మొత్తం సామర్థ్యం: 1549, ఎంఎల్డి, మూసీ నది వెంబడి ట్రంక్ లైన్లు వేసి మురుగు ప్రవాహాన్ని ఆపడానికి డిపిఆర్ సిద్ధమై ఉంది. అంచనా వ్యయం ?4700 కోట్లు.




# మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి :పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ కోరుకున్నట్లు తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆడపడుచులకు బతుకమ్మ దసరా పండుగలు ఆనందంగా జరుపుకోవలనే ఉద్దేశ్యంతో గోదాకృష్ణ ఫంక్షన్ హల్ లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళలకు సారె గా చీరల పంపిణీ కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి మహిళ సోదరీమణుల సారెగా చీరలను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు బతుకమ్మ పండుగ అని అన్నారు. ఆచారాలను గౌరవిస్తూ పేదింటి ఆడపడుచులు కూడా పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో ఆల్విన్ కాలనీ డివిజన్ మహిళలకు బతుకమ్మ చీరలను అందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఆడపడుచులకు చీరలను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. అనంతరం కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ దసరా ఉత్సవాలకు డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టమీద, శివమ్మా కాలనీ రామాలయం వద్ద వారి సౌకర్యార్థం అవసరమగు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మైదానాన్ని గుంతలు లేకుండా చదునుచేసి, దస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంబిర్ చెరువు కట్ట పైన జెసీబీ తో చదును చేసి ఉత్సవాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని అన్నారు. ఉత్సవాలు జరిగే ప్రాంగణాన్ని పరిసర ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించి బతుకమ్మ ఆడే మహిళల కోసం సిద్ధం చేస్తున్నామని తెలియచేసారు. అందరూ కలిసి ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు



**మొదటి పేజి తరువాయి :** సముదాయం లో గల అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అ నంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పద్మారావు నగర్ లోని పోల్ బాల్ హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకుని పూజలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్ కుమార్, అంబులెన్స్ సురేష్, మహేందర్ గౌడ్, కొత్తూరు వెంకట్, జనార్దన్, రంజిత్ తదితరులు ఉన్నారు.



# శ్రీ భవాని శంకర్ ఆలయంలో ఘనంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సరూర్‌నగర్ ప్రాంతంలోని సంకేశ్వర్ బజార్‌లో వెలసి ఉన్న శ్రీ భవాని శంకర్ ఆలయంలో శ్రీ కనకదుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 22 సోమవారం నుండి అక్టోబర్ 2 గురువారం వరకు కొనసాగనున్న ఈ ఉత్సవాలు భక్తి, ఆరాధన, ఆధ్యాత్మికతతో కళకళలాడుతున్నాయి. ప్రతి రోజూ ఉదయం 10 గంటలకు చండీహోమం, నిరాజనం, మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద వితరణ జరుగుతుండగా, సాయంత్రం 7 గంటలకు లలితా సహస్రనామ పారాయణం, కుంకుమార్చన కార్యక్రమాలు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో నిర్వహిం చబడుతున్నాయి. ఆలయ పరిసరాలు అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుండగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనార్థం తరలివస్తున్నారు. ప్రత్యేకంగా అక్టోబర్ 2న జరిగే విజయదశమి సందర్భంగా రుద్రహోమం, చండీ మూలమంత్ర హోమం, అష్టోత్తర శత కలశాభిషేకం, మహా పూర్ణాహుతి నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకో నున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదే రోజు సాయంత్రం 7 గంటలకు జరిగే రావణ దహనం కార్యక్రమం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ కార్యక్రమం కోసం ఆలయ ప్రాంగణంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నీటి, విద్యుత్, పార్కింగ్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఒక్క రోజు చండీహోమం రుసుము రూ.1,516గా, పదకొండు రోజుల చండీహోమం రూ.12,116గా నిర్ణయించారు. ఒక్క రోజు కుంకుమార్చనకు రూ.351, పదకొండు రోజుల కుంకుమార్చనకు రూ.2,016, ఒక్క రోజు ప్రసాదానికి రూ.851, పదకొండు రోజుల ప్రసాదానికి రూ.6,516 రుసుములు నిర్ణయించారు. భక్తులు తమ శక్తి సాధ్యానుసారం హోమాలు, అర్చనలు చేయవచ్చని ఆలయ అధికారులు తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఇంటిలో సుఖశాంతులు, సంపదలు నెలకొనాలని పూజారులు ఆశీర్వదించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ధ్వజస్తంభం నుండి గర్భగుడి వరకు దీపాల కాంతులు, పూలతో అలంకరించిన వాతావరణం భక్తులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్తోంది. చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారి సేవలో పాల్గొంటున్నారు. ప్రతి రోజూ నిర్వహించే చండీహోమం సమయంలో పూజారులు వేదమంత్రోచ్చారణలతో ఆవాహన చేసిన దేవతామూర్తుల దర్శనం భక్తులను ఆత్మీయంగా ఆకర్షిస్తోంది. లలితా పారాయణం సమయంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి స్తోత్రాలు, భజనలు పాడుతూ భక్తిరసంతో తేలియాడుతున్నారు. దసరా రోజున జరిగే మహా పూర్ణాహుతి, రావణ దహనం వేడుకలతో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ పూజలలో పాల్గొనడం ద్వారా భక్తుల జీవితంలో అశుభాలు తొలగి, విజయాలు, ఐశ్వర్యం, శాంతి చేకూరుతుందని పండితులు విశ్వాసం వ్యక్తం చేశారు. సరూర్‌నగర్ శ్రీ భవాని శంకర్ ఆలయం ప్రస్తుతం ఆధ్యాత్మిక క్షేత్రంగా మారి భక్తజన సందోహంతో నిండిపోగా, అమ్మవారి దివ్య దర్శనం పొందేందుకు భక్తులు తరలివస్తున్నారు.

## దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండలి : సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఎంతో మహిమాన్వితమైన అమ్మవారిని భక్తితో సేవిస్తే కష్టాలు తొలిగిపోతాయి అని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ లోని పలు ఉత్సవ కమిటీల ఆహ్వానాల మేరకు మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్బంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, శితల్ రాజ్ పురోహిత్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, అనీష్ రెడ్డి, శంకర్, శామ్యూల్, రాఖీ, కృపాకర్, సరోజ, ఎడ్ల రమేష్, ఎడ్ల మనోజ్, అనిల్, భాస్కర్, ప్రశాంత్, లడ్డు, కిషోర్, రాజేష్, అనురాధ, శిరీష, మౌనిక స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి శ్రీనివాస యాదవ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మధునానగర్ కాలనీలోని శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్‌ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్, అధ్యక్షులు మామిడి బాలిరెడ్డి కమిటీ సభ్యులు ప్రకాష్, ధనశేఖర్, శ్రీకాంత్ రెడ్డి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చండీ హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సీతాఫలమండి లోని కనకదుర్గ సమేత ఉప్పలమ్మ దేవాలయంలో ఆదివారం చండీ హోమం జరిగింది. ఆలయాన్ని సందర్శించిన సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ప్త్యేక పూజలు నిర్వహించారు. చండీ హోమంలో పాల్గొని శాస్త్రోక్తంగా నిర్వహించిన పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొగ్గుల కృష్ణ, ప్రతినిధులు అశ్విన్, శేఖర్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్ పల్లి పాత గ్రామంలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుండి బతుకమ్మను అందంగా పూలతో అలంకరించి తీసుకుని వచ్చి కూకట్ పల్లి గ్రామంలో ఒకచోట ఉంచి వాటి చుట్టూ ఆడి పాడి ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కి చెందిన కురుమయ్య గారి జగత్ రావు కుమార్తె కుర్మయ్య గారి శరణి ఏర్పాటు చేసిన బతుకమ్మ పలువురుని ఆకర్షించింది. ఆటపాటలతో బతుకమ్మను ఊరేగింపుగా తీసుకువెళ్లి కూకట్ పల్లి పిఎన్ఎం స్కూల్ సమీపంలో నిమజ్జనం చేశారు.

## అమ్మవారి సేవలో!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గాంధీనగర్ డివిజన్లోని వివేక్ నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో బీ ఆర్ ఎస్-పార్టీ యువ నాయకుడు ముఠా జయసింహ డివిజన్ అధ్యక్షుడు ఎం రాకేష్ కుమార్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ పద్మ దంపతులు, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ చారి, కరిక కిరణ్ కుమార్, రామకృష్ణ ముదిరాజ్, ఆనంద్, సోను, విజయ్,మురారి తదితరులు పాల్గొన్నారు

## శ్రీమహా చండిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన జియాగూడలోని శ్రీమహంకాళి అమ్మవారు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడలోని శ్రీ మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఆలయంలో అమ్మవారు ప్రత్యేకంగా శ్రీ మహా చండిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజ కార్యక్రమాలు అప్పారావు శాస్త్రి పంతులు,దేవాలయ అర్చకులు భరద్వాజ్ పంతుల ఆధ్వర్యంలో అమ్మవారి అలంకరణ,పూజ కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతిరోజు అమ్మవారి ఆలయంలో ఉదయం 6.00 గంటలకు పంచామృత అభిషేకం,హోమం,హారతి, సాయంత్రి 6.30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన,అఖండ హారతి,పల్లకి సేవ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు తెలిపారు.



జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎల్లారెడ్డి గూడ నాగార్జున కమ్యూనిటీ హాల్లో ప్రధానమంత్రి .నరేంద్ర మోదీ మన కీ బాత్ కార్యక్రమాన్ని కేంద్రమంత్రి.కిషన్ రెడ్డి గంగాపురం తో కలిసి వీక్షించిన ఖైరతాబాద్ మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి. **జూబ్లీహిల్స్/మేజర్ న్యూస్**

# కొండాపూర్‌లో యుతి క్లినిక్ ప్రారంభం

## ముఖ్య అతిథిలుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి , ఎంపీ కొండావిశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రజలకు ఆధునిక,నాణ్యమైన ఆరోగ్యసేవలు అందుబాటు లో ఉండాలనే లక్ష్యంతో కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ సమీపంలో యుతి క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ సి. సురేష్ రెడ్డిలు హాజరయ్యారు. యుతి క్లినిక్స్‌ను ప్రముఖ వైద్యులు కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్ డా. ద్రోణంరాజు విభు, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. పుష్పక్ రెడ్డి చాడ, కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్, సెక్సాలజిస్ట్ డా. కంభంపాటి శ్రీనివాస్,కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డా. కృష్ణ సంయుక్తంగా స్థాపించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ "ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండడం అత్యంత అవసరం. ఆధునిక సౌకర్యాలతో యుతి క్లినిక్స్‌ను ప్రారంభించడం గర్వించదగిన విషయం. బిజీ జీవితంలో సమయం దొరకని వారికి, సమగ్ర పరీక్షలు అవసరమైన వారికి ఈ క్లినిక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఆరోగ్య సదుపాయాలు సమాజంలో ప్రతి ఒక్కరికి చేరే విధంగా ఇలాంటి ప్రయత్నాలు మరింతగా జరగాలని అన్నారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "హైదరాబాద్‌లో పెరుగుతున్న ఆరోగ్య అవసరాలకు తగిన విధంగా యుతి క్లినిక్స్ సమగ్ర వైద్య సేవలను అందించడం సంతోషకరం. ఆధునిక పరికరాలు, నిపుణులైన వైద్యుల సేవలు ఒకేచోట అందుబాటులో ఉండటం రోగులకు ఆశాజనకంగా ఉంటుందని పేర్కొన్నారు.

మాజీ ఎంపీ శ్రీ సురేష్ రెడ్డి మాట్లాడుతూ"వైద్య సేవలు కేవలం ఇక్కడే కాకుండా నగరమంతా చేరేలా యుతి క్లినిక్స్ విస్తరించాలని ఆశిస్తున్నా" అన్నారు. క్లినిక్ ఫౌండర్స్ మాట్లాడుతూ "యుతి క్లినిక్స్‌లో ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు, నిపుణులైన వైద్యుల బృందం, ఆరోగ్య పరీక్షలు, ప్రత్యేక విభాగాల చికిత్సలు అన్నీ ఒకే చోట లభిస్తాయి. మా ప్రధాన లక్ష్యం ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, సమయానుకూల చికిత్స. రాబోయే రోజుల్లో మరిన్ని కేంద్రాల ద్వారా సేవలను విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# సుధా రెడ్డి పింక్ పవర్ రన్ 2వ ఎడిషన్‌లో పాల్గొన్న 20,000 మంది

## లీండర్ పేస్, జూలియా మోర్లీ, ఓపల్ సుచతా చువాంగ్‌స్రీ హాజరు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సుధా రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పింక్ పవర్ రన్ 2025 రెండో ఎడిషన్‌కు నెక్లెస్ రోడ్ వేదికైంది. స్తన క్యాన్సర్ అవగాహన, ముందస్తు గుర్తింపు లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 20,000 మందికి పైగాపాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ దాతృత్వవాది సుధా రెడ్డి, ఎంఈఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణా రెడ్డి, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ జూలియా మోర్లీ, టెన్నిస్ లెజెండ్ లీండర్ పేస్ లు ఘనంగా ప్రారంభించారు. ప్రస్తుత మిస్ వరల్డ్ 2025 ఓపల్ సుచతా చువాంగ్‌స్రీ సైతం పాల్గొని ఈ ఉద్యమానికి తన మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా మిస్ వరల్డ్ కరీబియన్, మిస్ నమీబియా, మిస్ వరల్డ్ ఓషియానియా, మిస్ వరల్డ్ అమెరికాస్, మిస్ వరల్డ్ యూరప్, మిస్ వరల్డ్ ఏషియా తదితర అంతర్జాతీయ సుందరీమణులు, మిస్ ఇండియా వరల్డ్ నందిని గుప్తా, నికితా పోర్వాల్ లు పాల్గొని రన్‌కు మరింత శోభను చేకూర్చారు. ట్రైడ్ %౩% ఫైన్ ' థీమ్‌తో నిర్వహించిన ఈ రన్‌లో విద్యార్థులు, వృద్ధులు, కార్పొరేట్ ప్రముఖులు, సెలబ్రిటీలు, ఇన్ఫ్లుయెన్సర్లు, రాష్ట్ర నేతలు, అంతర్జాతీయ రన్నర్లు, బడుగు మహిళలు కలిసి పాల్గొని సమాజంలో అవగాహన పెంచారు. ప్రధాన రన్‌కు ముందు ఫిట్‌నెస్ వర్క్‌షాపులు, క్యాన్సర్ సర్వైవర్ కథలు, సోషల్ మీడియా చాలెంజ్‌లు నిర్వహించారు. పురుషుల విభాగంలో 10 కి.మీ రన్ విజేతగా అంకిత్ గుప్తా (30:52 నిమిషాలు) నిలిచారు. ఆయన తరువాత కమలాకర్ దేశ్ముఖ్ (31:01 నిమి), శుభమ్ సింధు (31:31 నిమి)లిలిలు రన్నరప్ స్థానాలు దక్కించుకున్నారు. మహిళల విభాగంలో సీమా సీమా (34:44 నిమి) ఫస్ట్ ప్లేస్ సాధించగా, భారతి నైన్ (35:46 నిమి), సోనికా సోనికా (36:40 నిమి) రెండవ, మూడవ స్థానాలు పొందారు.

# ఆఫీసర్స్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి 34 లక్షలు

- కాలనీలలో మౌళిక సదుపాయల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నా
- బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో నూతన సిసి రోడ్ల నిర్మాణం కోసం 34 లక్షల రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామని, డివిజన్ పరిధిలోని కాలనీల వాసులకు కావాల్సిన మౌళిక సదుపాయలు కల్పించడమే లక్ష్యంగా పని చేసుత్నునని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి రోజు ప్రజల మధ్యలో ఉంటు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నానని తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో 34 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం పట్ల కాలనీ వాసులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతు కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం కోసం 34 లక్షలు నిదులు మంజూరు చేయించి తమ కాలనీ సమస్యలను పరిష్కరించారన్నారు. కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉందని, తాగునీటి సమస్య కూడా ఉందని సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కార్పోరేటర్‌ను కోరారు. స్పందించిన కార్పోరేటర్ సంబందిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాలాజీ, వైస్ ప్రసిడెంట్ వెంకట్‌బెజవాడ, పవిత్ర, జనరల్ సెక్రటరీ మహేష్‌గుప్తా, జాయింట్ సెక్రటరీ యాదగిరి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాజశేఖర్, కోశాధికారి రఘుపతిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్, మోహన్‌రెడ్డి, రాంచందర్ నాయుడు, శ్యామ్‌లాల్, వీరస్వామి, ఎన్‌వి శ్రీనివాస్, రమేష్ నాయుడు, డి.యమ్ శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, రమేష్, జలందర్‌రెడ్డి, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# వనస్థలిలో ప్రధాని మన్‌కీ బాత్‌ను వీక్షించిన బిజెపి శ్రేణులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కాటం క్రాంతి ఆద్వర్యంలో వనస్థలిపురం కాంప్లెక్స్ ఏరియాలో రాజధాని టీ పాయింట్ వద్ద ప్రధానమంత్రి మన్ కీ బాత్ 126వ ఎపిసోడ్‌ను బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీల వాసులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు చిట్టిప్రోలు రవికుమార్, డివిజన్ ఉపాధ్యక్షుడు గంగాపురం రామాంజనేయులు, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆది నరసింహారావు, అరుణ్‌జోగి, కోశాదికారి అశోక్‌కుమార్‌వాగ్మోడ్, ఓబిసి మోర్చా అధ్యక్షులు కుంచ అనిల్‌గౌడ్, బిక్షపతిగౌడ్, కాటం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# భగత్ సింగ్ యూత్ వారి అమ్మ వారి సేవలో కొలిశెట్టి సంజయ్‌కుమార్

## అమ్మ వారికి ప్రత్యేక పూజలు – సంజయ్‌ను సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని జైహింద్‌బాబు కిరాణా మర్చంట్ వీధిలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా అమ్మ వారి మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులతో కలిసి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ దాత వనస్థలిపురం శ్రీనివాసట్రావెల్స్ ఎండి శ్రీనివాస్, భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు నల్ల భరత్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, శశాంక్‌గౌడ్, రోహిత్‌గుప్తా, ఆద ర్శ్, సతీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేవీనవరాత్రు లను పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ వీణాపాణినగర్,వాణి నగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అమ్మవారి పూజకు హజరైన ఆమెను, ఆయా మండపాల వద్ద శాలువాతో సన్మానించారు. అనంతరం కార్పొరేటర్, ఆయా మండపాలు వద్ద భక్తుల కోసం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొన్న ప్రేమ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా జరిగిన ప్రత్యేక పూజలకు మూసాపేట్ డివిజన్ ప్రగతి నగర్ వెల్ఫేర్ కోడిచెర్ల వినోద్ కుమార్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , పండుగ సూర్య ,పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, గోపి కమిటీ సభ్యులు సంజయ్ కుమార్ ,శ్రీనివాస్ చారి ,రాజేందర్, మహేందర్ ,శివ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 9వ జాతీయ పికిల్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ హవా



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా పికిల్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్‌లోని జమ్మూ సిటీలో సెప్టెంబర్ 26 నుంచి 28 వరకు జరిగిన 9వ జాతీయ పికిల్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2025లో తెలంగాణ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి విజయ పతాకాన్ని ఎగరేసింది. రాష్ట్ర స్థాయి ఎంపికల ద్వారా అమెచ్యూర్ తెలంగాణ పికిల్‌బాల్ అసోసియేషన్ ఎంపిక చేసిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించి తెలంగాణ గర్వకారణమయ్యారు. సెప్టెంబర్ 13,14 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎంపికై ఈ జాతీయ పోటీల్లో పాల్గొన్నారు. తెలంగాణకు బంగారు, కాంస్య పతకాల సొంతం ఈ ఛాంపియన్‌షిప్‌లో 35 మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఉపాధ్యక్షురాలు సుచరిత ఠాకూర్ మరియు జట్టు కోచ్ పి. చక్రపాణి అద్భుత ఆటతీరు కనబరచి బంగారు పతకం గెలుచుకున్నారు. అదే విధంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలా దేవి, 50 మహిళల సింగిల్స్ మరియు మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో రెండు కాంస్య పతకాలు సాధించి రాష్ట్ర క్రీడాభిమానులను ఉల్లాసపరిచారు. ఆమె విజయం అన్ని వయస్సుల మహిళా క్రీడాకారిణులకు ఆదర్శంగా నిలిచింది. మంత్రులు, అధికారులు అభినందనలు జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించడంతో రాష్ట్ర క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, విజేతలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ "జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు పతకాలు గెలవడం తెలంగాణ గర్వకారణం. ఈ విజయాలు పికిల్‌బాల్ క్రీడ ప్రాచుర్యాన్ని మాత్రమే కాకుండా, మన రాష్ట్ర క్రీడా ప్రతిభను కూడా దేశానికి చాటుతున్నాయి. స్పోర్ట్స్ అథారిటీ ఎండి డా. సోనీ బాలా దేవి ఉద్యోగరీత్యా క్రీడాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా స్వయంగా క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించడం విశేషం" అని అన్నారు. పికిల్‌బాల్ అభివృద్ధికి కట్టుబాటు పికిల్‌బాల్ క్రీడను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి, భవిష్యత్ చాంపియన్లను తీర్చిదిద్దడంలో కట్టుబడి ఉందని అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి జగన్మోహన్ ప్రకటించారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో పికిల్‌బాల్ క్రీడ వేగంగా విస్తరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం మరియు క్రీడా సంస్థలు మరింత సహకరించాలన్నదే తమ ఆకాంక్ష అని వారు తెలిపారు.

# ఘనంగా...విజయదశమి ఉత్సవం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం నేరేడ్‌మెట్‌లోని జెజె నగర్ గ్రౌండ్స్‌లో విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో సంఘ కార్య కర్తలు, నాయకులు, భజన బృందాలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంప్ర దాయ విలువలు, దేశభక్తి, సామాజిక ఐక్యత ను ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్య క్రమాలు జరిగాయి. ఉత్సవంలో పరేడ్, గణపతి వందనాలు, దేశభక్తి గీతాలు ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగించాయి. ఈ కార్యక్రమం ద్వారా దేశ, సమాజ నిర్మాణం, యువత జాతీయతా స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుందని సంఘ సభ్యులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతామూర్తి, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, ప్రసన్న, సుధాకర్, శ్యామ్, దినేష్, అకారం సాయి, సుబ్బరాయుడు, పవన్, కిట్టు మరియు ఇతర సంఘ్ సభ్యులు హాజరయ్యారు.

# టిజిపిఎస్‌సీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

సనత్‌నగర్,మేజర్ న్యూస్:తెలంగాణ అస్తిత్వం సంస్కృతి సనాతన ధర్మానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టిజిపిసిబీ) సనత్‌నగర్ కార్యాలయంలో ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రకృతిని, ప్రకృతి పరిరక్షణను చాటిచెప్పే ఈ వేడుకల్లో భాగంగా ఉద్యోగినిలు నూతన వస్త్రాలు ధరించి ఉదయం నుండే తంగేడు,గునుగు, బంతి, చామంతి పూలతో బతుకమ్మలను అత్యంత భక్తి శ్రద్ధలతో పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు.మహిళా ఉద్యోగులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, కాళ్లను కదుపుతూ "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" వంటి పాటలతో ఆడిపాడారు. దీనితో ఆ ప్రాంతం అంతా సందడిగా మారింది.అనంతరం బతుకమ్మలను నీటి తొట్టెలో నిమజ్జనం చేసి,అమ్మకు నివేదించిన ఫలహారాలను పంచుకొని అందరూ కలిసి సంబురాలు చేసుకున్నారు.సాంకేతిక,శాస్త్రీయ,పరిపాలన,ఖాతాలు విభాగాల ఉద్యోగులతో సహా మహిళా సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



# కెనడాలో బతుకమ్మ సంబరాలు!! : డా. శాంతి కృష్ణ ఆచార్య



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా ఏ దేశంలోకి వెళ్లిన ఏ పనులలో భాగస్వాములైన మన భారతదేశ కీర్తిని ఇనుమడింపజే విధంగా మన కార్యాచరణ, మన నడవడిక ఉండాలని, తద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసి ప్రపంచ శాంతిని సాధించగలమని బతుకమ్మ తల్లి గ్రంథకర్త, సహస్ర మహోత్సవ సామ్రాట్, ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య ప్రవాస భారతీయులైన కెనడా తెలుగు ప్రజలకు విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రతీక, ప్రజల ఆరాధ్య దైవం బతకమ్మ తల్లి మహోత్సవాలను పురస్కరించుకొని కెనడా దేశంలోని టోరంటో మహానగరంలో తాకా- తెలుగు అలయన్సెస్ ఆఫ్ కెనడా అధ్యక్షులు రమేష్ మునికుంట్ల అధ్యక్షతన ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన బతుకమ్మ తల్లి మహోత్సవాలలో డా. శాంతి కృష్ణ ఆచార్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని మతాలలోనీ సంస్కృతుల కన్నా సనాతన సంస్కృతే మొట్ట మొదటిదని ఇది పురాతనమైన భారతీయ సంస్కృతినీ, మానవ నాగరికత మొదలైన తొలినాళ్ల నుండే అనేక సంస్కృతులు వెలుపడ్డాయని తద్వారా ఆయా సంస్కృతులతో విభిన్న మతాలు ఏర్పడి ఆయా మతాల సంస్కృతులను ఆధారం చేసుకుని వేరువేరు పేర్లతో విశ్వసృష్టి, నిలయ, లయ కారకులైన విరాట్ విశ్వకర్మ పరమాత్మను మాత్రమే పూజిస్తున్నారని విజ్ఞానవంతులైన మానవులే కాకుండా సృష్టిలోని అన్ని ప్రాణులు కూడా విరాట్ విశ్వకర్మనే పరమాత్మనే పూజిస్తున్నాయని డా. ఆచార్య అన్నారు సగటు సామాన్య జీవితాన్ని గడుపుతున్న మనం మరింత మెరుగైన, ఆనందకరమైన జీవనం గడపాలంటే సూర్యభగవానున్ని, పంచభూతములతో పాటు సమస్త సృష్టి, నిలయ, లయ కారకుడైన విరాట్ విశ్వకర్మ పరమాత్మని అనునిత్యం స్మరిస్తూ.. ధ్యానిస్తూ... జీవనాన్ని కొనసాగించాలని తద్వార మానవ జన్మకు పరిపక్వత చేకూరుతుందని డా. శాంతి కృష్ణ ఆచార్య అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా చౌటపల్లి గ్రామం నుండి ప్రారంభించబడిన బతుకమ్మ తల్లి ఉత్సవాలు నేడు ప్రపంచవ్యాప్తంగా అంబరాన్ని తాకే సంబరాలతో నిర్వహించుకోవడంతో పాటు త్రిశక్తి దేవతలైన లక్ష్మీమాత, గౌరీ మాత, సరస్వతి మాతలు ఏకరూపం దాల్చి అవతరించిన బతుకమ్మ తల్లి వాస్తవికతను ప్రపంచానికి తెలియజేసే విధంగా మహోత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన అన్నారు సేవా రంగమేదైనా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలని అప్పుడే నిజమైన సంతృప్తిని పొందగలుగుతామని, నిస్సహాయులకు సహాయ సహకారాలు ఏవైనా మనస్ఫూర్తిగా అందజేయాలని అప్పుడే నిజమైన ఆనందాన్ని పొందగలుగుతామని, భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పే దిశగా మన సేవలు ఉండాలని అందుకు మహోన్నతుల మార్గాలను అనుసరించి మానవతా విలువల్ని పెంపొందించే దృక్పథంతో ముందుకు సాగాలని డా. శాంతి కృష్ణ ఆచార్య కోరారు.కెనడా దేశాన్ని అబ్బురపరిచే విధంగా జరిగిన బతుకమ్మ తల్లి మహోత్సవాలకు కెనడా ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దీపికా దామెర్ల, ఒంటారియా మెంబర్ ఆఫ్ ప్రొఫెషనల్ పార్లమెంట్ దీపక్ ఆనంద్ గారలు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఐసిఐసిఐ బ్యాంకు కెనడా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హిమదర్ ముద్దిపట్ల, హనుమంతాచారి సామంతపూడి, అరుణ్ కుమార్ లాయం, కాశి అన్నదాన సత్రం ట్రస్ట్ జనార్ధన శర్మ, కెనడా రాజకీయ నాయకులు కేశవ్ మాదాడి, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ నాగార్జున రెడ్డి, తాకా కోశాధికారి చారి వేలాదిగా తెలుగు ప్రజలతో పాటు కెనడా ప్రజలు కూడా బతుకమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొన్నారు అనంతరం బతుకమ్మ తల్లి ప్రతిమలను అలంకరించి ప్రత్యేక ఆకర్షణను చేకూర్చిన మహిళలకు లక్ష్మీకాసులను, బతుకమ్మ తల్లి జ్ఞాపికలను బహుకరించారు ఈ మహోత్సవాలలో పాలుపంచుకుని బతుకమ్మ తల్లి పండుగను విజయవంతంగావించిన ప్రజలందరికీ రమేష్ మణికుంట్ల ధన్యవాదాలు తెలియజేశారు, మహోత్సవాలకు సహకరించిన తాకా సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 'సనాతన సాహితి' గంగాధరాచార్యులకు ఘన నివాళి!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సనాతన సాహితీ ప్రతినిధి, విశ్వబ్రాహ్మణ నేత గంగాధరాచార్యులు (82,మిర్యాలగూడ) ఈనెల 19న మరణించారు. రైల్వేలో ఉద్యోగం చేసారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ,ఐక్యతకు గంగాధరాచార్యులు జీవితాంతం కృషిచేసారు. సాహిత్య బ్రహ్మ వీవీఎల్ నరసింహారావు వియ్యంకులు గంగాధరాచార్యులు.విద్యాసాగర్ మామగారు కావడం విశేషం.మౌలాలి సనాతన సాహితీ ప్రచురించిన ఎన్నో పుస్తకాలకు వీరు ఆర్థిక సహకారం అందివ్వడం జరిగింది.విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు-పి.చంద్రప్రకాశరావు, జీ.వీపుర య్యాచార్యులు, గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు, కొండపి వెంకట గణేష్ బాబు,సనాతన సారథి మౌలాలి ప్రతినిధులు ఓ ప్రకటనలో గంగాధరాచార్యులకు ఘన నివాళులు అర్పించారు. .గంగాధరాచార్యుల ప్రతిభ, సేవలను గుర్తుచేసుకున్నారు!!

# త్రిశక్తి! ! :



త్రి శక్తి ఆలయం లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి ని కలిసిన బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి. ఈ సందర్భంగా సామాజిక వేత్త ప్రసాద్ హైద్రాబాద్ నుండి విచ్చేసి బండి సంజయ్ కుమార్ కు అమ్మ వారి జ్ఞాపిక ను అంద జేశారు. కరీంనగర్ లో ఈ భేటీ లో హైదరాబాద్ వాస్తవ్యులు శారద, అర్జున్ , శ్యామ్ రెడ్డి కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# ఆరోగ్యవంతమైన గుండె కొరకు సరైన మార్గం

▶▶ వరల్డ్ హార్ట్ డే ఈ ఏడాది థీమ్ "డోంట్ మిస్ ఏ బీట్"ఎంచుకోవడం జరిగింది

▶▶ డాక్టర్ ఏ .నగేష్ (కార్డియోథొరాసిక్, హార్ట్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ అపోలో హాస్పిటల్స్)



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రజలకు పలు సూచనలను వైద్య ప్రపంచం అందిస్తోంది. మన జీవన ప్రమాణంలో కొన్ని చిన్న మార్పులతో ప్రాణాంతకమైన హృద్రోగాన్ని దూరం చేసుకోవచ్చు అని అపోలో హాస్పిటల్స్ ప్రముఖ కార్డియోథొరాసిక్ హార్ట్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ డాక్టర్ ఏ .నగేష్ సూచిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలలో అత్యధికం హృద్రోగాలు, గుండెపాటు కారణంగానే, ఏటేట దాదాపు 17.1మిలియన్ల మరణాలకు ఇవి కారణమవుతున్నాయి. గత 40 సంవత్సరాలుగా కార్డియో వాస్కులర్ వ్యాధి కారక మరణాలు మన దేశంలో పెరుగుతున్నాయి ఆయన తెలిపారు. ఈ కార్డియోవాస్కులర్ వ్యాధ్నింది వ్యక్తి పనితీరు, ఆర్థిక స్థోమతపై కూడా ప్రతికూల పభావాన్ని చూపుతుంది. ఈ ఏడాది థీమ్తో " డోంట్ మిస్ ఏ బీట్ "ఎంచుకోవడం జరిగింది. ఇది గుండెపోటు,హృద్రోగాల నివారణకు రక్షణ అందించేందుకు ప్రజలను ప్రోత్సహిస్తోంది.

దీనికి అనుగుణంగా ఈ థీమ్కు మద్దతు పలుకుతూ సులభమైన మార్గాలను అపోలో ఆసుపత్రి కార్డియాలజిస్టు సూచిస్తున్నారు. వాటిలో..

రక్తంలో గ్లూకోజు స్థాయులు తెలుకోండి: రక్తంలో గ్లూకోజు ఉంజాల్సిన స్థాయి కంటే ఎక్కువగా ఉండటాన్ని మధుమేహం అంటారు. మధుమేహ బాధితుల్లో 60 శాతం మరణాలకు గుండె జబ్బులే కారణమవుతున్నాయి. కాబట్టి మధుమేహం ఉన్నవాళ్ళు దాన్ని ఖచ్చితంగా నియంత్రణలో పెట్టుకోవటం చాలా అవసరం. అలాగే మిగతా వాళ్ళు కూడా. అప్పుడప్పుడు రక్తపరీక్ష చేయించుకుని, రక్తంలో గ్లూకోజు స్థాయిలు ఎక్కువగా ఉంటున్నాయేమో..తమకు మధుమేహం వచ్చిందేమో తెలుసుకోవటం చాలా అవసరం. రక్తపోటు చూసుకోండి: అధిక రక్తపోటు (హైబీపీ) అనేది గుండెపాటు, గుండె జబ్బులకు కారణమవుతున్న అతిపెద్ద ముప్పు కారకం, వాస్తవానికి ఎవరికైన బీపీ ఉండాల్సిన దానికంటే ఎక్కువున్నా గూడా పైకి ఎలాంటి లక్షణాలూ, సమస్యలూ బాధలూ కనబడవు. దీనివల్ల చాలామందికి హైబీపి వచ్చినా, ఉన్నా కూడా.. ఆ విషయం తెలియదు. కానీ లోపల్లోపల దానివల్ల జరిగే నష్టం జరిగిపోతూనే ఉంటుంది. అందుకే దీన్ని సైలెంట్ కిల్లర్ అంటారు.

కొలెస్ట్రాల్.. బీఎంఐ.. చూసుకోండి: చాలామంది గుర్తించటం లేదుగానీ.. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఇండాల్సిన దానికంటే ఎక్కువ ఉండటం కూడా పెద్ద ముప్పే. దీనివల్ల తలేత్తే పెద్ద ఇబ్బంది రక్తనాళాలు పూడుకుపోవటం,ఫలితంగా గుండెలో రక్తనాళాలు పూడుకుపోయి గుండెపాటు రావచ్చు .మెదడులోని రక్తనాళాల్లో పూడికలు వచ్చి.. పక్షవాతం వంటి సమస్యలూ ముంచురావోచ్చు. ఇవేకాదు. కొలేస్ట్రాల్ ఎక్కువ ఉండటం వల్ల ఇంకా చాలా ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు.గుండెకు బలాన్నివ్వండి: మనం తినే ప్రతిదీ మనకూ, మన గుండెకూ శక్తినిచ్చేదే. అయితే మనం ఒక్క శక్తినే చూసుకోకూడదు. మంచి ఆరోగ్యాన్ని కూడా ఇచ్చేదాన్నే తినటం,అలాంటి వాటినే ఎంచుకోవటం ముఖ్యం గుండెను బాధించకండి: మన గుండె ఒక యంత్రంలా క్షణం తీరిక లేకుండా పని చేస్తూనే ఉంటుంది. దానికి ఇబ్బందులు తెచ్చిపెట్టే పనులు చెయొద్దు,గుండెకు పని చెప్పండి:నిత్యం చురుకుగా ఉంటూ,చక్కటి శారీరక శ్రమ ఉండేలా చూకుకోండి .దీనివల్ల గుండె జబ్బుల ముప్పు బాగా తగ్గి పోతుంది. జీవితం కూడా రోజంతా ఉల్లాసంగా గడుస్తుంది.

## నగరంలో క్రైమ్ రేట్ తగ్గుముఖంపట్టినందుకు పోలీసుల కృషిని అభినందించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ నగరంలో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో పోలీసుల కృషి ఎంతో అభినందనీయమని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అన్నారు. ఆదివారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా తన కార్యాలయంలో ఉన్నతాధికారులతో రివ్యూ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది సమిష్టిగా,సమన్వయంతో కృషి చేయడంవల్లనే నగరంలో నేరాల సంఖ్య గణనీయంగా త గ్గడంపట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తంచేశారు. గత ఏడాదితో పోలీస్తే ,ఈ ఏడాది క్రైమ్ రేట్ స్పష్టమైన తగ్గుదల కనిపించిందని,ఇది పోలీసుల నిబద్ధతకు తగిన నిదర్శనమని ఆయన చెప్పారు. సెప్టెంబరు,2023–ఆగస్టు,2024,సెప్టెంబరు,2024–ఆగస్టు,2024 తగ్గుదల శాతం హత్య 85–73–, 14 శాతం,హత్యా యత్నం 259–185–, 29శాతం గాయపర్చడం కేసుల్లో 2,409–2,037–, 15శాతం,కిడ్నాప్లో 698 –616 –,12శాతం,సైబర్ క్రైమ్ డిటెక్షన్లో కేసులు 4,348–3,745–,14శాతం సైబర్ క్రైమ్ డిటెక్షన్లో మెరుగుదల,సైబర్ నేరాల నియంత్రణలో హైదరాబాద్ పోలీసులు మంచి ప్రతిభను కనబరిచారని,కేసుల సంఖ్య తగ్గడమేకాకుండా, డిటెక్షన రేటుకూడా గత ఏడాది 40శాతం ఉండగా, ఈ ఏడాది అది 42శాతంకు మెరుగుపడిందని ఆయన వివరించారు. ఆస్తి సంబంధిత నేరాల్లో మొత్తం ఆస్తి సంబంధిత కేసుల్లో గత ఏడాది 5,482 కేసులు నమోదు కాగా, ఈఏడాది ఆ సంఖ్య 4,082కు తగ్గిందని,26శాతం తగ్గుదల నమోదైనట్లు,రికవరీ రేటుకూడా గత ఏడాది 54శాతం ఉండగా,ఈ ఏడాది అది 55శాతంకు మెరుగుపడిందన్నారు. ఆస్తి నేరంకు సంబంధించి లాభంకోసం హత్య కేసులు 5 డిటెక్షన్,రెండు రకవరీలు,83శాతం –40శాతం, దోపిడి కేసులు 251,డిటెక్షన్ 237,రికవరీ,85శాతం కేసులు 135 డిటెక్షన128 రికవరీ 33శాతం–46శాతం, గృహభేదనం కేసులు 450,డిటెక్షన్ 298 రికవరి,61శాతం కేసులు 443,డిటెక్షన 284 ,రికవరీ, 80శాతం 2శాతం దొంగతనాల కేసులు 4,778,డిటెక్షన్,2,616 రికవరీ,50శాతం కేసులు 3,501,డిటెక్షన్,1,944,రికవరీ 51శాతం–27శాతం,మహిళలపై నేరాలుఃమార్పు శాతం రేప్ కేసులు 632–485 లో23శాతం తగ్గుదల, వరకట్న మరణం కేసులుః 11–13–18శాతం పెరుగుదల,కిడ్నాప్ 265–239 10శాతం తగ్గుదల,వేధింపులుః1,358–1,351–ఒక శాతం తగ్గుదల,స్త్రీల గౌరవానికి భంగంః 1,004–803లో 20శాతం తగ్గుదల,మొత్తం అన్ని కేసులలో గత ఏడాది (సెప్టెంబరు–2023–ఆగస్టు2024)38,206 కేసులు నమోదుకాగా,ఈ ఏడాది (సెప్టెంబరు,2024–ఆగస్టు,2025)ఆ సంఖ్య 31,533కు తగ్గిందని,ఇందులో 17శాతం తగ్గుదల నమోదు అయిందని ఆయన చెప్పారు. హైదరాబాద్ నగర పోలీసులందరు ఒక టీమ్ వర్క్గ పనిచేసి శాంతి భద్రతలను కాపాడటంలో అద్భుతమైన ఫలితాలను సాధించారని,దీని ఫలితంగానే నగరంలో పండుగలు,ఊరేగింపులు,సభలు ఏలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్క ఆధికార,సిబ్బందికి,హృదయ పూర్వకంగా వారందరిని అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి,హైదరాబాద్ను నేర రహిత నగరంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర అదనపు సి.పి. విక్రమ్సింగ్ మాన్,అదనపు సి.పి. (క్రైమ్స్) పి. విశ్వ ప్రసాద్,,జాయింట్ సి.పి. (ట్రాఫిక్) డి. జోయల్ డేవిస్,జాయింట్ సి.పి. (అడ్మిన్) పరిమళ హానా నూతన్,డి.పి. డి.సి.పి. ఎన్. శ్వేత,సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ,వెస్ట్జోన్ డి.సి.పి. ఎస్.ఎం. విజయ్కుమార్,నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమళ్, ఈస్ట్ జోన్ డి.సి.పి. బి. బాలస్వామి, సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. ఆపూర్వరావు,ట్రాఫిక్ డి.సి.పి.లు కె. రాహుల్ హేడ్గే,ఆర్.వేంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ డి.సి.పి. ధారా కవిత, ఉమెన్స్ సేఫ్ట్ డి.సి.పి. లావణ్య నాయక్ జాదవ్,సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్, సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. ఎస్. చైతన్యకుమార్,ట్రాఫిక్ డి.సి.పి. ఎస్. శ్రీనివాస్,టాస్క్ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర ఐ.టి.సెల్ డి.సి.పి. కె. పుష్పతోపాటు ఇతర సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూసఫ్ గూడలో అంగరంగ వైభవంగా జరిగిన బతుకమ్మ వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బతుకమ్మ వేడుకలు జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడ డివిజన్ మహబూబ్ ఫంక్షన్ హాల్ లో యూసఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ ఆధ్వర్యం లో శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. ఎల్ఈడి స్క్రీన్, డే లైట్స్ వెలుగుల మధ్య సాగిన బతుకమ్మ వేడుకలు చూడడానికి అనేక మంది మహిళలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి, జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ వారి కుమార్తె, మాగంటి అక్షర కుమారుడు వాత్సల్య ముఖ్య అతిథిగా బతుకమ్మ వేడుకలలో నియోజకవర్గ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## జనసేన నాయకులు నాగుబత్తుల రాంబాబును మర్యాద పూర్వకంగా కలిసిన గద్దె విజయ్నేత – శాలువాతో సత్కారం



వనస్థలిపురం,మేజర్న్యూస్ః ఆంధ్రప్రదేశ్ కాకినాడ జనసేన సీనియర్ నాయకులు నాగు బత్తుల రాంబాబును ఆదివారం బిఎన్రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త మర్యాద పూర్వకంగా కలిశారు. జనసేన సీనియర్ నాయకులు బాలాజీనాయుడు, చైతన్య, రాంబాబు, బ్రహ్మంలతో కలిసి గద్దె విజయ్నేత రాంబాబును కలిసి శాలువాతో ఘనంగా సత్తకరించారు.

## శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో ఆదివారం శ్రీ వారి ప్రత్యేక కళ్యాణ మహోత్వవం



వనస్థలిపురం,మేజర్న్యూష్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ వారి ప్రత్యేక కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఉత్సవాలను పురస్కరించుకొని విశేషంగా హాజరవుతున్న భక్తులకు ప్రతి రోజు ఆలయంలో ప్రత్యేక పూజుల, ప్రత్యేక హోమ కార్యక్రమాలతో పాటు ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. సాయంత్రం యాగశాలలో విశేష హోమములు, తిరువీధి ఉత్సవం, పవళింపు సేవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి సంజయ్కుమార్, కార్యదర్వి సత్యనారాయణ, కోశాధికారి కె. శ్రీధర్, సహాయ కోశాధికారి జె. రామలక్ష్మి, సాంబ శివరావు, సునీల్కుమార్గౌడ్, రమేష్బాబు వివరించారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI**
**O.S. No. 639 OF 2025**

**Between:**
Smt. Godavari Bai & others
**.... Plaintiffs**
**And**
The Tahsildar, Alwal Mandal & others
**... Defendants**

To
All Concerned

**NOTICE**

Whereas the Plaintiffs above named have instituted a Suit O.S. No.639/2025 on the file of the Hon'ble I Addl. Senior Civil Judge, M.M. District at DIET Premises, Neredmet, Malkajgiri for Declaration to declare them as legal heirs of deceased Sri Sampath Raj Prajapathi and to succeed his estate including the suit schedule properties and if anyone have any claims in respect of the above, you are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit on the 15th day of October, 2025, at 10-30 a.m. to answer the claim.

Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence on merits.

**//BY ORDER OF THE COURT//**

**P. VAMSHIKRISHNA REDDY**
ADVCATE,
No.264/NP, Western Bliss,
Kapra, M.M. District.
**Ph: 8143997878**
**ADVOCATE FOR PLAINTIFFS.**

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE-CUM- ADDITIONAL CHIEF JUDICIAL MAGISTRATE, MEDCHAL-MALKAGIRI AT : KUSHAIGUDA**
**O.S. No. 702 OF 2025**

Between:
**Smt. TATHARI BALAMANI and 4 Others**
...Plaintiffs
**AND**
**1. THE TAHSILDAR,** Mandal Revenue Officer, Malkajgiri Mandal.
**2. ALL CONCERNED.** ..DEFENDANTS

To,
**The Defendant No-2**
**ALL CONCERNED**
Sir/Madam

Please take notice that the Plaintiffs herein has filed the above Suit for Declaration of Plaintiffs as Legal heirs of Late Tathari Ramulu alias Tatari Ramulu who was Husband of First plaintiff and father of other plaintiffs. He died on **07-02-2024** at residence, Leaving behind the plaintiffs as his Legal heirs and successors to his Property "All That the Entire Residential Independent House bearing No.9-124/1, on Plot No.04, in Survey No.714 (Old No.668) **admeasuring 95.00 Sq.yards** or 79.42 Sq.Mtrs., with Plinth area of 1440.00 Sq.feet (Ground and First Floor) of R.C.C.Roof on Pillars, Situated at VENKATESHWARA NAGAR, Under Greater Hyderabad Municipal Corporation, Malkajgiri Circle, North Zone, Malkajgiri Mandal, follows:-Ranga Reddy District., and bounded under as follows: N : RESIDENTIAL HOUSE NO.9-124; S : RESIDENTIAL HOUSE NO.9-125; E : RESIDENTIAL HOUSE NO.9-123/1; W : 66-00" WIDE ROAD. Vide Registered Sale Deed bearing doc. no. **11576/2015**, Dt. 03-06-2015. The above said case is posted to **29-10-2025** at 10.30 am in the above Court. If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid original documents failing which the case will be heard and decided on merits in your absence.

**(By order of the Hon'ble Court)**
**GANJI SAI KUMAR, Advocate**
Off. #12-1-1640/1, Shanthinagar,
North Lalaguda, Secunderabad-500017
Telangana State **Cell No: 9666288080**

# జీవోల ద్వారా బీసీల రిజర్వేషన్ల పెంపు అసాధ్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తీరుతో బీసీల 42 శాతం రిజర్వేషన్లు త్రిశంకు స్వర్గంలో పడ్డాయని, జీవో నెంబర్ 9 ద్వారా రిజర్వేషన్లు పెంపు అసాధ్యమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం హైదర్గూడ ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ నేతలు నాగుల శ్రీనివాస్, అరుణ్ యాదవ్, జక్కుల వంశీకృష్ణ ,శేరిపల్లి నాగేశ్వరరావు లతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రిజర్వేషన్లను షెడ్యూల్ 9 లో పెట్టేందుకు బలమైన ప్రయత్నాలు చేయడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, గవర్నర్ లపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చేందుకు ఎటువంటి ప్రయత్నాలు చేయకుండానే జీవో తో ఎన్నికలకు పోయేందుకు సిద్ధపడటం దురదృష్టకరమన్నారు. స్థానిక ఎన్నికలకు హైకోర్టు పెట్టిన సెప్టెంబర్ నెల డెడ్లైన్ తొలగిపోతున్న నేపథ్యంలో బీసీల పట్ల కాంగ్రెస్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విధిలేఖనే రాజకీయ లబ్ధి కోసం జీవో నెంబర్ 9 తెచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోరాటం చేయకుండానే కేంద్రం , కోర్టులపై నెట్టి రిజర్వేషన్లను ఎగరగొట్టే ప్రయత్నం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాడని అన్నారు. హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాల్లో సైతం 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో 9 సంవత్సరాల వరకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగని రోజులు మరిచిపోవద్దని గుర్తు చేశారు. తొందరపాటు నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల చేతిలో అబాసపాలు కావద్దని ఆయన హెచ్చరించారు.

## అమ్మవారి కృపతో అన్నింటా విజయం సాధించాలి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అమ్మవారి కృపతో మౌలాలి డివిజన్ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలి...అన్నింటా విజయం సాధించాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. దేవి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా శనివారం రాత్రి ఆమె, మౌలాలి డివిజన్ పరిధిలోని పిబి సూర్యనగర్ లో అమ్మవారిని దర్శించుకున్నా రు. ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీ స్సులు,తీర్థ ప్రసాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను నిర్వాహకులు, శాలువా తో ఘనంగా సన్మానించారు. ఆయా మండ పాల వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించి భక్తులకు శరన్నవరాత్రి, దసరా శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ మాజీ అధ్యక్షులు అనిపెద్ధి సాయిబాబు, రామకృష్ణ, మోహన్ రావు, లత, రాజేశ్వరి, సుధాకర్ తది తరులు పాల్గొన్నారు. అనంతరం సాయినాథ పురం సాయి, బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ప్రత్యేక పూజకు కార్పొరే టర్ హాజరైనారు. అదే విధంగా కట్ట మైసమ్మ ఆలయం దర్శించుకున్నారు. ఇక్కడ కరాటే మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని కార్పొరేటర్లు సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు

## ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ఉత్సవాలు
- హాజరైన పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు







కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో బతుకమ్మ ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు, పిల్లలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మత్స్య కార పారిశ్రామిక సహ కార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్, ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పండుగ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బోనాల తర్వాత అతి పెద్ద పండుగగా బతుకమ్మను నిర్వహిస్తారని గుర్తుచేశారు. రేపు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో జరగబోయే బతుకమ్మ వేడుకలు వరల్డ్ గిన్నిస్ రికార్డును అధిగమించేలా భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున జన్మభూమి కాలనీలో మహిళలు పాల్గొని బతుకమ్మ సంబరాలు జరపడం ఆనందకరమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించినం దుకు ముఖ్య అతిథులు పట్వారి శశిధర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా తయారు చేసిన తలపాగాలతో సత్కరించడం విశేషంగా ఆకట్టుకుంది. మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. రంగురంగుల లైట్ల వెలుగుల్లో వేడుకలు కళకళలాడాయి. ప్రత్యేకంగా డ్రెస్ కోడ్‌తో పాల్గొన్న చిన్నారులు బతుకమ్మ పాటలతో చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పట్వారి శశిధర్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున విజయవంతమైన బతుకమ్మ ఉత్సవాలకు సహకరించిన స్థానిక ప్రజలకు, సహకరించిన వారందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. ఎల్లమ్మబండ ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలు జరగడం స్థానికులకు మరపురాని అనుభూతిని కలిగించింది.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ వెల్ఫేర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఎస్ఎంఆర్ బౌద్ధనగర్ అధ్యక్షుడు కంది శైలజ శ్రీకాంత్ స్థానిక కార్పొరేటర్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం, దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీ పద్మారావు గౌడ్ అమ్మవారిని దర్శించుకునానరు. ఇందులో బిడబ్ల్యూఎఫ్ఏ మెంబర్లు బీఆర్ఎస్ లీడర్లు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ





చందానగర్,మేజర్ న్యూస్ : దసరా పర్వదినం సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఎనక్లేవ్,జవహర్ నగర్ కాలనీ,కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు శ్రీ దుర్గా మాత అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజ కవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో , శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓ వెంకటేష్, కాజా, పాత్రికేయ మిత్రులు మల్లేష్,నాయకులు ,కార్యకర్తలు,కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణి చేసిన జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్



జవహర్ నగర్, మేజర్న్యూస్ః దేశ ప్రధాని నరేంద్రమోడి 75వ పుట్టిన రోజును బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకుంటున్నారు. 15 రోజుల పాటు పలు అభివృద్ది , అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జవహర్‌నగర్ ఈస్ట్ బీజేపీ అధ్యక్షులు కర్లపుడి జోగారావు ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్‌నగర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ విచ్చేసి దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణి చేశారు.హ్యాపీ బర్త్ డే మోదీ సార్ అంటూ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి ‘శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దివ్యాంగులకు శాలువలు కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...అభివృద్దిలో భారత్‌దేశంను అగ్రభాగాన నిలబెట్టిన మార్గదర్శకులు ప్రధాని మోదీ అని కొనియాడారు. బారతదేశంను నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టెందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. దివ్యాంగులకు అన్ని విధాల అండగా ఉంటానని చెప్పారు. ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మహేందర్‌యాదవ్, పశ్చిమ శాఖ అధ్యక్షులు కమల్, రాష్ట్ర నాయకులు మైపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రమౌళి, రంగుల శంకర్, తెలంగాణ రాష్ట్ర వికాలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్, లక్ష్మినారయణ, పుణ్యారాజు, సన్నీ, రామ్‌నాయక్, అనీల్, మహేందర్, శ్రీధర్, నేతి శ్రీధర్, రమేష్, సమ్మయ్య, నర్శింహ, డప్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలో ఫైవ్ ఎలిమెంట్స్ ఇన్‌ఫ్రా 'ఆల్టిలియా' విలాసవంతమైన విల్లా కమ్యూనిటీ ఆవిష్కరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఫైవ్ ఎలిమెంట్స్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ దక్షిణ హైదరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న తుక్కుగూడలో 'ఆల్టిలియా' పేరుతో అత్యాధునిక ప్రీమియం విల్లా కమ్యూనిటీని ఆవిష్కరించింది. ఈ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జాగిల్ ఫౌండర్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాజ్ పి. నారాయణం, ఫైవ్ ఎలిమెంట్స్ ఇన్‌ఫ్రా కో ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ కోటి రెడ్డి భవనం, ఫైవ్ ఎలిమెంట్స్ ఇన్‌ఫ్రా డైరెక్టర్ మాధవి కోటి రెడ్డి, కంపెనీ మేనేజింగ్ పార్టనర్ సాయిశ్రీనివాస్ రెడ్డి, టెక్నికల్ హెడ్ రమేష్ గౌడ్, సేల్స్ హెడ్ నరేంద్ర కుమార్, మార్కెటింగ్ హెడ్ ప్రియాంకా రెడ్డి, అలాగే డిజైన్ కన్సల్టెంట్ ఆర్కిటెక్ట్ సతీష్ కుమార్, ల్యాండ్‌స్కేప్ డిజైనర్ సుజాతా రావు, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ టీమ్ సభ్యులు అజయ్ కుమార్, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 7.8 ఎకరాల్లో విస్తరించి 70 వాస్తు సూత్రాలకు అనుగుణంగా రూపొందిన 4బిహెచ్‌కే విల్లాలతో కూడిన ఈ ప్రాజెక్ట్ లగ్జరీ, పచ్చదనం, ప్రకృతి సమతుల్యాన్ని ప్రతిబింబిస్తోంది. హెచ్‌ఎండీఏ, రేరా అనుమతులు పొందిన ఈ ప్రాజెక్ట్ పారదర్శకత, నాణ్యత, విశ్వసనీయతలో మైలురాయిగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. మూడు అంతస్తుల నిర్మాణంతో 4,600 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఈ విల్లాల్లో నాలుగు బెడ్రూములు, ప్రత్యేక హోమ్ థియేటర్, సర్వెంట్ క్వార్టర్స్, రెండు కార్ల పార్కింగ్ సదుపాయం, ఎలివేటర్ ప్రొవిజన్ ఉన్నాయి. లివింగ్ డైనింగ్ ఏరియాలో ఇటాలియన్ మార్బుల్ ఫ్లోరింగ్, బెడ్రూమ్ థియేటర్లలో వుడ్ విట్రిఫైడ్ ఫ్లోరింగ్, గ్రోహే కోహ్లర్ వంటి గ్లోబల్ బ్రాండ్ల సానిటరీ ఫిట్టింగ్స్, 11 అడుగుల ఎత్తైన సీలింగ్, వీడియో డోర్ కాలింగ్, స్మార్ట్ హోమ్ ఫీచర్లు, సెంట్రలైజ్డ్ గ్యాస్ కనెక్షన్, మాడ్యులర్ కిచెన్ రెడీనెస్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, మల్టీపర్పస్ హాల్, అతిథి గదులు, లైబ్రరీ, యోగా ఏరోబిక్స్ స్టూడియో, ఇండోర్ గేమ్స్, కేఫిటీరియా, బిజినెస్ లౌంజ్, ఇన్‌ఫర్మరీతో పాటు స్విమ్మింగ్ పూల్స్, ల్యాండ్‌స్కేప్డ్ గార్డెన్స్, ఔట్‌డోర్ జిమ్‌లు, పార్టీ లాన్స్, అంఫై థియేటర్, స్పోర్ట్స్ కోర్ట్స్, పిల్లల ఆటస్థలాలు, పెట్ పార్క్ వంటి విలాసవంతమైన వసతులు ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ వర్షపు నీటి సంరక్షణ, నీటి పునర్వినియోగం, సెంట్రలైజ్డ్ వాటర్ సాఫ్టెనింగ్, అండర్‌గ్రౌండ్ కేబులింగ్, చెట్లతో కప్పిన రోడ్లు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయగా, భద్రత కోసం డీజీ బ్యాకప్, సోలార్ ఫెన్సింగ్, 24 గంటల సీసీటీవీ పర్యవేక్షణ కల్పించారు. ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో ఉండటంతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఐటీ కారిడార్లు, రాబోయే ఇండస్ట్రియల్ హబ్‌లకు తక్కువ సమయంలో చేరుకునే సౌకర్యం ఉంది. ప్రశాంత వాతావరణంలో నగర సౌకర్యాలను కోల్పోకుండా నివసించాలనుకునే కుటుంబాలకు ఆల్టిలియా సరైన ఎంపికగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా జాగిల్ ఫౌండర్ రాజ్ పి. నారాయణం మాట్లాడుతూ "దక్షిణ హైదరాబాద్‌లో ఆల్టిలియా ప్రీమియం లివింగ్‌కి కొత్త ప్రమాణం సృష్టిస్తోంది. లగ్జరీ, ప్రకృతి సమతుల్యం, కమ్యూనిటీ లైఫ్ సమన్వయం చేస్తోంది" అన్నారు. ఫైవ్ ఎలిమెంట్స్ ఇన్‌ఫ్రా కో%–%ఫౌండర్ డాక్టర్ కోటి రెడ్డి భవనం మాట్లాడుతూ "మా లక్ష్యం కేవలం విల్లాలను లగ్జరీగా నిర్మించడమే కాదుబీ ప్రకృతితో కలిసిపోయే జీవనవిధానాన్ని అందించడం. స్థల వినియోగం, కాంతి, సౌకర్యాలను సమతుల్యం చేస్తూ భవిష్యత్తు తరాలకు నిలిచే ప్రాజెక్ట్‌ను రూపొందించాం" అన్నారు. కంపెనీ డైరెక్టర్ శ్రీమతి మాధవి కోటి రెడ్డి మాట్లాడుతూ "ఆల్టిలియా ప్రతి కుటుంబానికి ఆధ్యాత్మిక ప్రశాంతత, సౌకర్యం, సొగసును అందించే వేదికగా నిలుస్తుంది" అన్నారు.

# బాలల సందడి !!



విద్యార్థులు చదువులతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలలో సైతం రాణించాలని అతిధులు అన్నారు, ఈ విధంగా వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను నృత్య కళాకారులుగా గురువులను సైతం వారు అభినందించారు ఆదివారం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు వివిధ రంగాలలో రాణిస్తున్న పలువురికి జాతీయ పురస్కారాలకు ప్రధాన అందజేశారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ అతిధులను వేదికపైకి ఆహ్వానించి వారిని ఆత్మీయ సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య పల్లి విజయ నృత్య గురువులు మరియా పరాక్ ప్రసన్నలక్ష్మి మాధురి వెంకటరమణమూర్తి కోట రాజశేఖర్ దైవజ్ఞ శర్మ కౌలే జగన్నాధం తదితరులు పాల్గొన్నారు : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# నయా జమానా ఆయేగా:
## ప్రశాంత్ భూషణ్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నయా జమానా ఆయేగా– అని సుప్రీం కోర్ట్ సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ పేర్కొన్నారు.తెలంగాణ స్టేట్ డెమోక్రటిక్ ఫోరమ్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో సదస్సు జరిగింది.అన్ని వామపక్ష పార్టీలు ప్రజాసంఘాలు మానవ హక్కులసంఘాలు న్యాయవాదులు ఈ సదస్సులో పాల్గొన్నారు.ప్రజలు వామపక్షాల భావజాలానికి మద్దతు ఇస్తున్నారని ప్రజలు తమ వెంటే ఉన్నారని ప్రశాంత్ భూషణ్ అన్నారు. బిహార్ ఎన్నికల నేపథ్యం లో ఈ సదస్సు జరిగింది. ప్రధాని మోడీ బీజేపీ కేంద్ర మంత్రుల వ్యవహార శైలిని ప్ర శాంత్ భూషణ్ విమర్శించారు.కేంద్ర ఎన్నికల సంఘ పద్దతులు వివాద స్పదంగా ఉన్నాయన్నారు.జస్టిస్.బి.చంద్ర కుమార్ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు– సీపీఐ పశ్య పద్మ జాన్ వెస్లీ – సి పి యం పాల్గొన్నారు

## ప్రముఖ గాయని రాధా రాణి విశిష్ట ప్రయోగం !!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : త్యాగరాయ గానసభ లోని కళా లలిత కళా వేదిక పై రాధా రాణి ఆర్ట్స్ అండ్ మ్యూజికల్ నిర్వాహణలో ఆరు గంటల నిర్విరామ సినీ పాటల గానం చేశారు ఈ ఆరు గంటలలో 51 గీతాలు అక్కినేని నాగేశ్వర రావు నటించిన సినిమా లలో వి పాడారు యుగళ గీతాలు లో ప్రముఖ గాయకుడు వై ఎస్ రామ కృష్ణ సహా గళం అందించారు ఈ సందర్భం గా ముఖ్య అతిథిగా పాల్గొన్న వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు పాల్గొని రాధా రాణి 51 పాటల్ని స్వరం లో మార్పు జీర లేకుండా పాడారు అన్నారు ఇందుకు రామ కృష్ణ గళం కూడా దోహద పడింది అన్నారు రాధా రాణి కి వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డ్ బహుకరించారు గాయని లలిత వ్యాఖ్యానం చేయగా మధుర వీణ కార్యక్రమం సమన్వయం చేశారు

# రాగ నాట్యాలయ!!



21వ కార్యక్రమం రాగా నాట్యలయ గురువు రాగా రంజని దసరాసందర్భంగా భరత నాట్యం /దాండియా ఫోక్ అండ్ బతుకమ్మ,అట పాట జరిగినవి దీనికీ అతిధిగా కిరణ్ కుమార్ వచ్చి పిల్లలుకీ మెడల్ మెమెంటో అండ్ సర్టిఫికెట్ ఇచ్చిశుభాకాంక్షలు తెలిపి తల్లీతండ్రులు పిల్లలు నీ చదువు తో అట పాట, భరతనాట్యం,దేశ భక్తి గీతాలు, జానపదాలు, శాస్త్రియా సంగీతం, నేర్పించాలని అన్నారు,ఈ ప్రోగ్రాం సందర్భంగా శంకర్ రామి శెట్టి,, పవన్ రెడ్డి,బాపిరాజు,సరిత, యాంకర్ మోహన్ కృష్ణలను రాగా రంజిని / కిరణ్ కూమార్ సత్కరించారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# 'అశోక్‌నగర్ యూత్' దసరా వేడుకలు!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :అశోక్‌నగర్ యూత్ అసోసియేషన్ దుర్గా అమ్మవారి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గత 25యేళ్ళుగా ఈ వేడుకలను క్రమం తప్పకా నిర్వహిస్తునట్లు అధ్యక్షులు డీ.రమేశ్‌కుమార్, ఉపాధ్యక్షులు పి.రాజుతో పాటు నిర్వాహకులు శివసాయి కన్నయ్య,ప్రణీత్, విజయ్ ఈ వేడుకలను వైభవంగా కనులపండువగా నిర్వహిస్తునానరు.



కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల లో భాగంగా ఆదివారం అమ్మవారు శ్రీ వైష్ణవి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు...
**కర్మన్‌ఘాట్, మేజర్ న్యూస్....**

# వేడుక!!



సిటీసెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలో ఉన్న శ్రీరేణుకా ఎల్లమ్మ గుడిలో దసరా నవరాత్రుల పూజలు ప్రతిరోజూ నిర్వహిస్తున్నారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా గ్రంథాలయ సంస్థ పరిధిలోని పలు గ్రంథాలయాల మహిళా ఉద్యోగులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడిపాడారు. వినూత్నంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించి సంబరాలు చేసారు!! **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

సూర్య
www.suryaa.com
సోమవారం
29 సెప్టెంబర్ 2025

# నాగరికతకు మూలమైన నదులను కాపాడుకోవాలి

## ఏడుపాయల వద్ద అంతర్జాతీయ నదుల దినోత్సవం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఏడుపాయల వద్ద మంజీరా నది తీరంలో అంతర్జాతీయ నదుల దినోత్సవంను ఆదివారం ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ ఘనంగా నిర్వహించింది. కొత్త తెలంగాణ చరిత్ర బృందం , దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, గవర్నమెంట్ సిటీ కాలేజీ సభ్యులు భాగస్వాములుగా పాల్గొన్నారు. మంజీరా నదిని బృంద సభ్యులు వీక్షించి నదితో నడకను ఉదయం 9.30 గంటలకు ఫోరమ్ ఫర్ హైదరాబాద్ అధ్యక్షులు ప్రో.మణికొండ వేద కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ అన్నారు. నదులు నాగరికతకు మూలమని ,కాలుష్యానికి దూరంగా నదులను స్వచ్ఛంగా ఉంచాలని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో దాదాపు 100 దేశాల్లో జరుపుతున్న ఈ నదుల దినోత్సవాన్ని ఈ ఏడాదికి మెదక్ జిల్లాలోని ఏడుపాయల వద్ద మంజీరా నది సమక్షంలో జరుపుకుంటున్నామని తెలిపారు.గ్రూప్ 1 ఆఫీసర్ కరిపే రాజు మాట్లాడుతూ.. నదుల దినోత్సవం సందర్భంగా మంజీర నది వీక్షణ కార్యక్రమం చేపట్టిన ఫోరం ఫర్ ఏ బెటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మణికొండ వేదకుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫోరం సభ్యుడు వేణుగోపాల్ మాట్లాడుతూ, నది సంరక్షణ అంటే మన సంరక్షణ అని, ప్రకృతిని మనం కాపాడితే మనల్ని ప్రకృతి కాపాడుతుంది అని తెలిపారు.సూపర్డిటెంట్ ఆఫ్ ఇంజనీర్ ఏం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంజీర మీద కట్టిన ప్రాజెక్ట్ గురించి చెప్పారు. అంబటి వెంకన్న నది మీద పాట పాడి నది గొప్పతనాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు బుర్ర సంతోష్ , ఫోరమ్ ఫర్ ఏ బెటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ ఎం హెచ్ రావు , డా.రమా, డా పద్మ,సుతారావు వెంకటనారాయణ, నరేందర్ కేటీసీబీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్' వీక్షించిన ఎంపీ డాక్టర్ లక్ష్మణ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించిన 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్ ను బీజేపీ నాయకులు ఆదివారం వీక్షించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ యన్. వంశి రెడ్డి సమక్షంలో హనుమాన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పి. నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమం వివేకానంద నగర్ క్లబ్ హౌస్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ రావడంతో బిజెపి శ్రేణుల్లో నూతన ఉత్సాహంతో డివిజన్లోని నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ కి వివేకానంద నగర్ డివిజన్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, డాక్టర్ కొరడాల నరేష్, వివేకానంద నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు రేపన్ రాజు, కే. వేణు,డివిజన్ బిజెపి నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా గ్రూప్ వన్ పరీక్షలను భర్తీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

## టిపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం జరిగిందే నీళు నిధులు నియామకాల కోసం. అలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చిన రాష్ట్రంలో పది ఏండ్లు విచ్చలవిడి అధికారం అనుభవించి కేవలం తన కుటుంబం, తన వర్గం కోసం నీళ్ల దోపిడీ, నిధుల దోపిడీ, నియామకాల దోపిడీ చేసి ఇతరులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా జీవితాలు ప్రాణాలతో ఆటలు ఆడి వందలాది మంది విద్యార్థులు నిరుద్యోగ యువత ప్రాణాలు తీసుకున్న పాపిష్టి కేసీఆర్ పాలన నుండి విముక్తి ఇప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వరాష్ట్ర కళలను సాకారం చేస్తూ తెలంగాణ చరిత్రలో తొలిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేసింది. దానికి ప్రత్యక్ష నిదర్శనం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ కు చెందిన ప్రభాకర్ రెడ్డి నగర్లోని పూజారి లింగయ్య యాదవ్ కుమార్తె శ్రావణి గ్రూప్ వన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గ్రేడ్ 2 కమిషనర్ గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులు ప్రజలతో కలిసి ఆమె



నివాసానికి వెళ్లి ఆమెకు అభినందనలు తెలియజేస్తూ ఆమెను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయంతో పాటు విద్యా, వైద్యం అలాగే ఉద్యోగ అవకాశాలు కలిపిస్తూ సామాజిక ఆర్థిక ఆరోగ్య భద్రతకు సముచిత స్థానం కలిపిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మైనారిటీ సెల్ నాయకుడు బాకీ తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలను పరిశీలించిన కంచనపల్లి నాగరాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మ గా నిలిచే బతకమ్మ పండుగలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ అని కంచనపల్లి నాగరాజు అన్నారు. సోమవారం సద్దుల పండుగ సందర్భంగా ఐడియల్ చెరువు బతుకమ్మ ఆట ఆడే స్థలాన్ని పాటు చెరువుల్లో నిమజ్జనం సలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరవుతున్నట్లు తెలిపారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోగల దత్తాత్రేయ కాలనీలోని యాదగిరి శ్రవణ్ వారి మిత్రబృందం నెలకొల్పిన శ్రీ దుర్గామాత మండపాన్ని దేవి నవరాత్రుల భాగంగా అమ్మవారిని బోయ కిషన్, దుర్గేష్ తోఫాటు జిల్లా గణేష్ నేత అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నసంతర్పణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరికీ శుభాలతో విజయాలు కలగాలని కోరారు. తెలంగాణ ప్రాంతంలో దేవి నవరాత్రులతో పాటు మహిళలు అందరూ తీరొక్క పూలతో బతుకమ్మ సంబరాలు జరపటం అనవాహితి రేపు జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగకు వారందరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని మాల ధారణ చేసిన భక్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడు హేమంత్ పటేల్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బతుకమ్మ ఉత్సవాలు పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు హేమంత్ పటేల్ స్వంత డబ్బులతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు.వినాయక్ నగర్ డివిజన్ లోని నాగలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి బతు కమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తోందన్నారు. బతుకమ్మ పండుగ వేళ మహిళలకు చీరల పంపిణీ ద్వారా ఆనందాన్ని పంచుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాముయాదవ్, గోపాల్, మల్లేష్ చారి, శివ గౌడ్, సాయిగౌడ్, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంటకు బస్సులో తరలిన కార్పొరేటర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బాగ్ అంబర్పేటలోని బతుకమ్మ కుంట చెరువును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సాయంత్రం ప్రారంభిస్తున్న నేపథ్యంలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ , స్థానిక మహిళలతో కలిసి బస్సులో తరలి వెళ్లారు. కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా ద్వారా చెరువులకు పునర్జీవం పోస్తున్నాడని కొని ఆడారు. ఏడు కోట్లతో బతుకమ్మ కుంట చెరువును పునరుద్ధరించడం చారిత్రాత్మక ఘటనగా కీర్తించారు. ముఖ్యమంత్రి ఆలోచన ద్వారానే ఐదున్నర ఎకరాల్లో బతకమ్మ కుంట చెరువు ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. అడుగంటిన చెరువుల్లో తెలంగాణ ఆడబిడ్డలు మళ్లీ బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ఆ సుందర దృశ్యాన్ని తిలకించేందుకు హిమాయత్ నగర్ నుంచి ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ కుంట చెరువు వద్దకు



వెళ్లడం సంతోషకరమని వెల్లడించారు. ప్రజల ప్రభుత్వమైన కాంగ్రెస్ ద్వారానే నగర ప్రజల కలలు నెరవేరుతాయని ఆమె మరోసారి పేర్కొన్నారు

## పాపారాయుడు నగర్‌లో అట్ల బతుకమ్మ సంబరాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో.' అంటూ మహిళలు పాటలతో కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని పాపారాయుడు నగర్ లో మారుమోగింది. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను కూడళ్ల వద్దకు చేర్చి ఆడిపాడగా, పాపారాయుడు నగర్ లో జాతర సాగింది. పాటకు తగ్గట్ల చప్పట్లు చరుస్తూ ఆటలాడారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరాలకు విశేష స్పందన



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్..బోరబండ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో ఏకేవై ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాలకు ప్రజల్లోంచి విశేష స్పందన లభించింది. ఆరు వందల మందికి నేత్ర పరిక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కేటరాక్ట్ ఆపరేషన్ల సౌకర్యం కల్పించడం అలాగే కళ్ళఅద్దాలు, మందులను ఉచితంగ పంపిణీ చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. టీపీసిసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి అంజన్‌కుమార్ స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి శిబిరాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై వాకబు చేశారు. ఈ సందర్బంగ అంజన్ కుమార్ మాట్లాడుతూ మనకు తోచినంతలో ఇతరులకు సేవ చేయాలన్న తలంపుతో ఏకేవై ఫౌండేషన్ స్థాపించి ఇలా వెయిల మందికి ఉచితంగ పరిక్షలు, మందులు, కళ్ళఅద్దాలు, ఆపరేషన్లు చేయించడం ఎంతో పుణ్య కార్యక్రమం అని పేర్కొన్నారు. బాబా మాట్లాడుతూ అంజన్ కుమార్ యాదవ్ సహాకారంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వెయిల మందికి కంటి సమస్యకు పరిష్కారాం చూపడం హర్షనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు అశోక్, శివకుమార్, యూసుఫ్, మోహనాచారి, శిల్ప, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విష్‌ఫుల్' ప్రారంభంతో ప్రీమియం సెలబ్రేషన్-వేర్‌గా విస్తరించిన ఆదిత్య బిర్లా ఫ్యాషన్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: విష్‌ఫుల్' ప్రారంభంతో ప్రీమియం అకేషన్ వేర్ విభాగంలోకి అడుగుపెడుతు న్నట్లు భారతీయ ఫ్యాషన్‌లో ప్రముఖంగా పేరుగాంచిన ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ ప్రకటించింది. ఆధునిక భారతీయ మహిళ కోసం రూపొందించబడిన విష్‌ఫుల్, ప్రతి వేడుకకు అధునాతన లగ్జరీని రూపొందించే దుస్తులను అందిస్తుంది. ప్రత్యేకంగా రూపొందించిన డిజైన్ లాంగ్వేజ్‌తో తిరిగి రూప కల్పన చేసిన సౌందర్యాన్ని తీసుకువస్తుంది. ఈ ఆవిష్కరణ సందర్భంగా ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్, టీసీఎన్ఎస్ డివిజన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనంత్ దాగా మాట్లాడుతూ విష్‌ఫుల్ ప్రారంభంతో, ప్రీమియం అకేషన్ వేర్‌లో మేం కొత్త ప్రమాణా లను నెలకొల్పుతున్నాం. ఈ బ్రాండ్ నేటి వినియోగదారులు కోరుకునే




యాక్సెసిబిలిటీతో ప్రత్యేకంగా పునర్ని ర్మించిన నైపుణ్యాన్ని ఒకచోట చేర్చింది. ఆలోచనాత్మక లగ్జరీ, రాజీపడని నాణ్యతను ప్రతిబింబించే దుస్తు లతో జీవితంలోని సందర్భాలను ఆత్మవిశ్వాసంతో, హుందాగా వేడుక చేసుకునేందుకు మహిళలను శక్తివం తం చేయడమే మా ఆశయం. ఇది కేవలం మరొక బ్రాండ్ ప్రారంభం కాదు – ఇది మహిళల అకేషన్-వేర్‌లో మా నాయకత్వాన్ని బలోపేతం చేయడం, భారతీయ ఫ్యాషన్ భవిష్యత్తును రూపొందించడం గురించి" అని అన్నారు.

## ప్రజలు అందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి: కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా బాగుండాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. ఆదివారం ఆమె, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయినగర్ లో మహిళలు ఏర్పాటు చేసిన దేవీ మండపాన్ని దర్శించు కున్నారు. అదే విధంగా రేణుకానగర్ బాలాజీ గుడి గల్లీలో ఏర్పాటు చేసిన దుర్గామాతను కార్పొరేటర్ద దర్శించుకున్నారు. ఆయా మండ పాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆమె పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ను, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అమ్మవారి కృప ప్రజలు అందరిపై ఉండాలని, అందరూ సిరిసంపదలతో సుఖ శాంతులతో కలసి మెలసి ఆనందంగా ఉండాలని కోరుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆమె వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

## లింగంపల్లి గుల్మొహర్ పార్క్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (%=ూూ%) విజయదశమి ఉత్సవం లింగంపల్లి లోని గుల్మొహర్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా.కెఎస్ఎన్ నిఖిలేశ్ ముఖ్య అతిథిగా,హెచ్.మోహన్ కుమార్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు.అనేక మంది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వయం సేవకులు పూర్ణ గణవేష్ ధరించి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శక్తిని ఆరాధిస్తూ ఆయుధ పూజ నిర్వహించారు. భరతమాతను ఆరాధిస్తూ ఏకాత్మతా స్తోత్రం అందరూ కలిసి పఠించటం జరిగింది. ప్రేరణ దాయకం అమృతవచనం, శత వసంతాలు జరుపుకునే సంఘ గీతాన్ని ఆలపించారు.వక్త మాట్లాడుతూ "అధర్మం పై ధర్మం యొక్క విజయం విజయదశమి. 1925 వ సంవత్సరం విజయదశమి రోజు ప్రారంభించబడిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనేక అవరోధాలను అధిగమించి, ఎన్నో విజయాలు సాధించి ఈ 2025 వ సంవత్సరం విజయదశమి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ లోని హిందువులు భారతదేశానికి చేరుకోవడంలో సహాయం చెయ్యడం, దేశ సంస్కృతికి చిహ్నమైన రామజన్మభూమి ఆలయ నిర్మాణం, కన్యాకుమారిలో వివేకానంద స్మారక నిర్మాణం, ప్రకృతి విపత్తులైన దివిసీమ ఉప్పెన, కరోనా సమయాల్లో ప్రజలకు అండగా ఉండటం, వ్యక్తి నిర్మాణం ద్వారా ప్రజల్లో దేశభక్తిని పెంచటం వంటివి %=ూూ% విజయాలలో కొన్ని. ప్రజలు విలువలతో కూడిన జీవనాన్ని సాగించాలని పంచ పరివర్తన్ పేరుతో పౌర విధులు, కుటుంబ ప్రబోధన, సామజిక సమరసత, స్వదేశీ మరియు పర్యావరణ పరిరక్షణ అనే అంశాలను పాటించాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిర్దేశించింది." అన్నారు.



## రామారావు నగర్‌లో అట్ల బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో.' అంటూ మహిళలు పాటలతో కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని రామారావు నగర్ లో మారుమోగింది. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను కూడళ్ల వద్దకు చేర్చి ఆడిపాడగా, పాపారాయుడు నగర్ లో జాతర సాగింది. పాటకు తగ్గట్ల చప్పట్లు చరుస్తూ ఆటలాడారు.

## 'నృత్య లక్ష్మి' అవార్డు ప్రదానోత్సవం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గుర్రం జాషువా హరిచంద్ర నాటకం కాటికాపరి పద్యాలతో గ్రామీణల హృదయాలలో కొలువైయున్నారని కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు డాక్టర్ రాధ కుసుమ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కుసుమ ధర్మన్న కళా పీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీత్యాగరాయగానసభ కళాదీక్షితులు కళావేదిక నందు గుర్రం జాషువా జయంతి సందర్బంగా నృత్య లక్ష్మి అవార్డు ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా సూళ్లూరుపేటకు చెందిన కళాకారులు భానుతేజ, జాహ్నవి, యజ్ఞశ్రీ, నిత్యశ్రీ, లోహిత, జ్వలిత, నితిక లకు అవార్డుతో ఘనంగా సత్కరించారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ గుర్రం జాషువా సాహిత్యంలో జాతీయాభిమానం, సంఘ సంస్కరణల అభిలాష వీరి రచనల్లో వెల్లివిరుస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్ డాక్టర్ ఎస్.రామచంద్ర రావు, అరుణ జ్యోతి, నాట్యగురువు గిరిజ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణా రాజ్ పుత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ , కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ టివిఆర్ కాలనీ కమాన్ ను స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాల్కాజగిరి పార్లమెంట్ ఇన్ చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు , టివిఆర్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం



మియాపూర్,మేజర్ న్యూస్ : ప్రపంచ హృదయ దినోత్సవం (వరల్డ్ హార్ట్ డే) సందర్భంగా సిటిజన్ హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్ సిటిజన్ భవన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిటిజన్ హాస్పిటల్ డాక్టర్ పాతూరి అవినాష్ (కార్డియాలజిస్టు) హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు గుండె జబ్బులు,గుండెపోటుతో ప్రపంచవ్యాప్తంగా కోటి డెబ్బై లక్షల మంది మరణిస్తున్నారని అన్నారు. ఇది మొత్తం ప్రపంచ మరణాలలో 31 శాతం మంది ఈ విధమైన గుండె సంబంధిత మరణాలుగా నమోదవుతున్నాయని తెలిపారు.దీనివల్ల ప్రాణ నష్టంతో పాటు ఆర్థిక నష్టం కూడా జరుగుతూ ఉందని అన్నారు.నష్ట నివారణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ వారు ఈ విధమైన గుండె సంబంధిత జబ్బులపై ప్రజలలో సంపూర్ణమైన అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం ' హృదయాన్ని ఉపయోగించండి – హృదయాన్ని తెలుసుకో '. ఈ వ్యాధి రావడానికి గల కారణాలు పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులు వాడటం వలన, ఆల్కహాల్, మాదకద్రవ్యాల వినియోగం వలన, కొలెస్ట్రాల్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తినడం వలన, తగినంత శారీరక శ్రమ లేకపోవడం వలన, మానసిక ఒత్తిడి వలన, అధిక రక్తపోటు వలన, కిడ్నీ మరియు దంత వ్యాధుల వలన మొదలైన వాటి వలన గుండె జబ్బులు వస్తాయి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ప్రొఫెసర్ జయంత్ కుమార్, జి నరసింహారావు , వేణు మోహన్ రావు , పాండురంగయ్య , కాశీ విశ్వనాథ్ , వి యాదయ్య మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, కొక్కుల జనార్ధన్, పాలం శ్రీను, శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్, ప్రేమ్ సింగ్ హాస్పిటల్ ప్రతినిధి జాకీర్ , శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌తో భారత్ క్రికెట్ మ్యాచ్ అనుమతించడం సరికాదు- డాక్టర్ డిద్ది సుధాకర్




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రధాని మోదీ పాకిస్తాన్ తో భారత్ క్రికెట్ మ్యాచ్ ను అనుమతించడం దేశ ప్రజలను అవమానించిండామే అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డిద్ది సుధాకర్ మండిపడ్డారు. హైదరాబాద్ సుందరయ్య పార్క్ వద్ద పాకిస్తాన్ తో భారత్ క్రికెట్ మ్యాచ్ ను కేంద్ర ప్రభుత్వం అనుమతించదాన్ని నిరసిస్తూ ఆప్ ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మన దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సాహస్తున్న పాకిస్తాన్ ను ప్రధాని మోదీ ఎందుకు వెనుకేస్తూ వస్తున్నాడని ప్రశ్నించారు. భారత్ పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ లను నిషేదించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో అప్ రాష్ట్ర నేతలు ఎండి మజీద్. యెహాసన్. శబాజ్. అజీమ్ బేగ్. రాకేష్ రెడ్డి. రాకేష్ సింగ్. జావీద్ షరీఫ్. మౌనిక. లియకత్ తదితరులు పాల్గొన్నారు

# ఆటో కార్మికుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది

## దసరా పండుగ పోస్టర్ ను విడుదల చేసిన మారబోయిన రవికుమార్ యాదవ్

కొండాపూర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.ఆదివారం శేరిలింగంపల్లి హెచ్ సి యు డిపో వద్ద ఆటో యూనియన్ సభ్యులకు మద్దతు తెలుపుతూ దసరా పండుగ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన నేపథ్యంలో ఆటోలకు గిరాకీ ఉండడం లేదు. రూ.12వేల జీవన భృతి ఇస్తానన్న ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆటో కార్మికులందరికీ బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ లీడర్ వేముల మారన్న, పరశురాముడు యాదవ్, సజుభాయ్, సైదులు, ఎల్ల స్వామి, శామప్ప, కే.ఎన్.రాములు, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రినివాస్, శంకర్, కొండకల్ శ్రినివాస్, మల్లేష్ ముదిరాజ్, స్వామినాథ్, వెంకట్ రెడ్డి, నవీన్ గౌడ్, గంగాధర్ గౌడ్, మున్నా, సురేష్ యాదవ్, సతి గౌడ్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్, వద్దే



శ్రినివాస్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్, రాజు, వెంకట్ యాదవ్, బాలరాజ్, శ్రీకాంత్ రెడ్డి, ఆటో యూనియన్ కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తితో ఘనంగా జరుపుకోవాలి : వంశీముదిరాజ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నేత వంశీ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలోని షఫీనగర్, మహత్మగాంధీ నగర్ లలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలనను బీఆర్ఎస్ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వంశీ ముదిరాజ్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అమ్మ వారి భక్తులకు, మౌలాలి డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్ష లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, బాలస్వామి, రామకృష్ణ, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఓనమ్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : బీహెచ్ఈఎల్ లోని అన్నపూర్ణ ఆడిటోరియం వేదికగా ఓనమ్ పండుగను పురస్కరించుకుని నాయిర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓనమ్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం పాతాళ లోకం నుంచి తన ప్రజలను సందర్శించడానికి వచ్చే పురాణ చక్రవర్తి మహాబలికి స్వాగతం పలుకుతూ ఓనమ్ వేడుకలు నిర్వహిస్తారని అన్నారు. ఈ పండుగ కేరళ ప్రజల సంస్కృతి, ఐక్యత, దయ, కృతజ్ఞత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఓనమ్ పండుగలో ప్రధానమైన చివరి రోజు తిరువోనం నాడు కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఓనసాధ్య విందులో పాల్గొంటారని, ఈ పండుగ కేరళ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, యువ నాయకులు పృథ్వీ రాజ్, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ శివ శంకరన్, ప్రెసిడెంట్ మధుసుధన్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, నాయర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోహినిగా శారదాంబ



నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంటలోని శంకరమఠంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఆదివారం శారదాంబ మోహిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం దేవి భాగవతం పై ప్రవచన కార్యక్రమాన్ని కొనసాగించారు.అనంతరం వేనువాద్య కచేరీ శ్రవణానందంగా జరిగింది.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, బ్రాంచ్ హెడ్ గోరుగంతు రవి, పలువురు సంగీత సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నల్లకుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని ఆదర్శ నగర్ లో, చందానగర్ డివిజన్ లోని శివాజీ నగర్ మరియు పలు కాలనీలలో ఆయా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని చండీ హెూమం లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కే రాంచందర్, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ప్రజలు మాగంటి గోపీనాథ్‌ను మరిచిపోరు – కృష్ణా రావు





ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్. గత 15 యేండ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు మాగంటి గోపీనాథ్ అంధించిన సేవలను ఇక్కడి ప్రజలు ఎన్నటికి మరిచిపోలేరని కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణా రావు పేర్కొన్నారు. బతుకమ్మ సంబురాల్లో భాగంగా ఎర్రగడ్డలో ఆదివారం ఏర్పాటు చేసిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మాగంటి గోపీనాథ్ సతీమణి సునితా మాగంటితో కలిసి కృష్ణా రావు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణా రావు మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడు, ఎక్కడ లేని విధంగ బతుకమ్మ పండుగ సందర్భంగా లక్షల సంఖ్యలో మహిళలకు చీరలను అందజేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుంది. ఇక్కడ మీ నాయకుడు దివంగత మాగంటి గోపీనాథ్ ప్రతీ పండుగకు స్వతహాగా కానుకలు అందజేసిన విషయం మీ అందరికి తెలుసు. ఆయన జూబ్లీహిల్స్ ప్రజలకు అందించిన సేవలు వృధా పోకూడదన్న ఆలోచనతో కేసీఆర్ ఆయన సతీమణి సునితా మాగంటికి టికెట్ ఇచ్చి మీ ముందుకు పంపించారు. మాగంటి గోపీనాథ్‌కు ఎలా అండగా ఉన్నారో సునితా మాగంటికి మీ దీవెనలు అందజేసి ఎన్నికల్లో విజయం సాధించే విధంగా ఆశీర్వదించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయుడు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ శ్రవణ్, స్థానిక నేతలు డి.సంజీవ, షరీఫ్ ఖురేషి, అజీం, శ్రీకాంత్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీదుర్గామాత విగ్రహంవద్ద అన్నదాన కార్యక్రమం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపురాలోని నవ భారత సంఘం క మ్యూనిటీహాల్‌లో ప్రతిష్టించిన శ్రీదుర్గా మాత విగ్రహంవద్ద శనివారం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జై మాతా ది యూత్ ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,లక్ష్మినారాయణలను నిర్వాహకులు శ్రీకాంత్,సాగర్‌లు ఘనంగా సత్కరించారు.



ప్రధానమంత్రి నరేంద్రమోదీ మనకి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, బీజేపీ నాయకుడు గోపాలకృష్ణ యాదవ్ నివాసంలో వీక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారంతోపాటు మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా శంభీపూర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని సందర్శించాలని అసోసియేషన్ సభ్యులు వారు ఆహ్వానించారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ 34, 35 బ్లాక్ లలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల దగ్గర పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ఉద్యోగం పొందిన రంజిత్ రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాల్లో 43వ ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్ గా ఉద్యోగం సాధించిన జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్ పురి కాలనీకి చెందిన అక్కెనపల్లి రంజిత్ రెడ్డిని ఆదివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అభినందిస్తూ ప్రజాసేవలో మీ సేవలు భావితరాలకు స్పూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. రంజిత్ రెడ్డి జీవిత నేపథ్యం గమనిస్తే... చింతల్ లోని రెయిన్బో స్కూల్ లో పదవ తరగతి పూర్తిచేసి, మాసబ్ ట్యాంక్ లోని పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ పూర్తిచేసి, సీబీఐటి కళాశాలలో ఇంజనీరింగ్ విద్యను పూర్తిచేశారు. కాగా చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉన్న రంజిత్ రెడ్డి తల్లిదండ్రులు కూలిపని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండగా 2022 సంవత్సరంలో తండ్రిని కోల్పోయిన రంజిత్ రెడ్డి స్థానిక వైష్ణవీ టెక్నో స్కూల్ లో టీచర్ గా పనిచేస్తూ తల్లి ప్రేరణతో టీచర్ గా పనిచేస్తూనే జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూనే గ్రూప్ వన్ కు సంసిద్ధం అవుతూ మొదటి ప్రయత్నంలోనే డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సాధించారు. ఈ సందర్భంగా పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలవగా, ఎమ్మెల్యే శాలవాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో విద్యార్థులకు స్పూర్తిదాయకంగా నిలిచిన రంజిత్ రెడ్డి, ప్రజాసేవలో అందరికీ ఆదర్శంగా నిలిచి భావితరాలకు స్పూర్తిదాయకంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వైష్ణవీ టెక్నో స్కూల్ చైర్మన్ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ నెమలి సర్కిల్ దగ్గర షహీద్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్ విచ్చేసి భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ జ్వలించే నిప్పు కణిక, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలిట సింహ స్వప్నం అని,అసమానతల పై ఎగిసిపడ్డ విప్లవ పతాకం అని అన్నారు. ఆనాడు ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం తెల్ల దొరలపై భగత్ సింగ్ చేసిన తిరుగుబాటు యావత్ దేశాన్ని అక్కర్శించిందని అన్నారు. నేటి యువత భగత్ సింగ్ ఆశయా సాధనకు పాటుపడకుండా అయన మార్గంలో నడవ కుండా మతోన్మాదనికి, మత్తుపదార్థాలకు బానిసలుగా మారుతున్నారు అని అన్నారు. ప్రతి ఒక్కరు భగత్ సింగ్ ఆశయా సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశి యాదయ్య, పీ. దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటిన సంబరం. అమెరికాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను అమెరికాలోని ప్రవాస తెలంగాణీయులు ఘనంగా జరుపుకున్నారు. అమెరికాలోని ఆర్కన్ స్టేట్ లిటిల్ రాక్ లో ఉండే స్థానిక తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బతకమ్మ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షకుడు, సామాజికవేత్త రవీందర్ ముదిరాజ్ కుటుంబం సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మహిళలకు అతి పెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగ సంప్రదాయం రాష్ట్రంలోనే కాకుండా ఎల్లలు దాటడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. సప్త సముద్రాలు దాటి ఇక్కడికి వచ్చి బతుకమ్మ ఆటపాట చూస్తుంటే సొంత ఊరిలోనే ఉన్నట్టు అనిపించిందన్నారు. మహిళలు సంప్రదాయా దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, భక్తిశ్రద్ధలతో ఆడుతుంటే తెలంగాణ పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలా ఉందన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యత అక్కడీ వారికి తెలిపినట్లు పేర్కొన్నారు. అనంతరం సపంతి భోజనాలు చేసి సందడి చేశారు.

# తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాలి

## విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28 : తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసి ప్రపంచ శాంతిని సాధించగలమని విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య ప్రవాస భారతీయులైన కెనడా తెలుగు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రతీక బతకమ్మ తల్లి మహోత్సవాలను పురస్కరించుకొని కెనడా దేశంలోని టోరెంటో మహానగరంలో “తాకా” తెలుగు అలయన్సెస్ ఆఫ్ కెనడా అధ్యక్షులు రమేష్ మునికుంట్ల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బతుకమ్మ తల్లి మహోత్సవాలకు డా. శాంతి కృష్ణ ఆచార్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని మతాలలోనీ సంస్కృతుల కన్నా సనాతన సంస్కృతే గొప్పదన్నారు . పురాతనమైన భారతీయ సంస్కృతిని మానవ నాగరికత మొదలైన తొలినాళ్ల నుండే అనేక సంస్కృతులు వెలుపడ్డాయని, తద్వారా ఆయా సంస్కృతులతో విభిన్న మతాలు ఏర్పడి ఆయా మతాల సంస్కృతలను ఆధారం చేసుకుని వేరువేరు పేర్లతో విశ్వసృష్టి, నిలయ, లయ కారకులైన విరాట్ విశ్వకర్మ పరమాత్మను మాత్రమే పూజిస్తున్నారని తెలిపారు . తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా చౌటపల్లి గ్రామం నుండి ప్రారంభించబడిన బతుకమ్మ తల్లి ఉత్సవాలు నేడు ప్రపంచవ్యాప్తంగా అంబరాన్ని తాకే సంబరాలతో నిర్వహించుకోవడంతో పాటు త్రిశక్తి దేవతలైన లక్ష్మీమాత, గౌరీ మాత, సరస్వతి మాతలు ఏకరూపం దాల్చి అవతరించిన బతుకమ్మ తల్లి వాస్తవికతను ప్రపంచానికి తెలియజేసే విధంగా మహోత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. బతుకమ్మ తల్లి మహోత్సవాలకు కెనడా ఆరోగ్యశాఖ మంత్రి దీపికా దామెర్ల, ఒంటారియా మెంబర్ అఫ్ ప్రొఫెస్సీయల్ పార్లమెంట్ దీపక్ ఆనంద్ , ఐసిఐసిఐ బ్యాంకు కెనడా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హిమదర్ ముద్దిపట్ల, హనుమంతాచారి సామంతపూడి, అరుణ్ కుమార్ లాయం, కాశి అన్నదాన సత్రం ట్రస్ట్ జనార్ధన శర్మ, కెనడా రాజకీయ నాయకులు కేశవ్ మాదాడి, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ నాగార్జున రెడ్డి, తాకా కోశాధికారి చారి పాల్గొన్నారు.

# “యూని ప్లానెట్” ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రారంభం

## యువత విదేశాల్లో విద్యనభ్యసించినా మన దేశాభివృద్ధికై సేవలందించాలి

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపాలిటీ ఫెయిర్ మౌంట్ స్క్వేర్ నందు పటోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన “యూని ప్లానెట్” ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , ఎంపీ ఈటల రాజేందర్ , ఆంధ్రప్రదేశ్ వైసీపీ నాయకులు బైరెడ్డి సిద్దార్థ్ కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విదేశీ విద్యపై రోజురోజుకు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యా – ఉపాధి వైపుగా యువత దృష్టిసరిస్తున్నారని, మన దేశ యువత ఎక్కడ విద్యనభ్యసించినా మన దేశాభివృద్ధికై, యువతకు ఉపాధివైపుగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూని ప్లానెట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ చింతల్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో ఎటువంటి సమస్య ఉన్న తెలియజేయాలని కమిటీ సభ్యులకు తెలియజేశారు. కాలనీలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, కోశాధికారి సత్తయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, కమిటీ మెంబర్స్ బాలకృష్ణారెడ్డి, శ్రీరామ్ మూర్తి, శ్రీకాంత్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, పరమేష్, పురుషోత్తం రెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజ్ కుమార్, సదానంద్, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గురువు ఆంజనేయులు ముదిరాజ్‌కు ఘన సన్మానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీ మహంకాళి మాదేశ్వరి ఉత్సవ సమితి దూద్ బౌలి అధ్యక్షులు , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు సి.రాజేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు ముదిరాజును ఘనంగా సత్కరించారు. జియాగూడ పురాణపుల్ మహంకాళి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గత 25 సంవత్సరాలుగా నిర్విరామంగా ఆలయ అభివృద్ధికి గౌడుగు అంజనేయులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గౌడుగు ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ భక్తులు హోమం, కుంకుమార్చన,పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, భక్తులు ఉదయం సాయంత్రం దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు అరవింద్ ముదిరాజ్, కే సత్యనారాయణ, జె. సుదర్శన్ తో పాటు యువజన వివిధ రాజకీయ పార్టీ నాయకులు గౌడుగు అంజనేయులు ను సన్మానించి శాలువా, పూలమాలతో అభినందించారు.

## శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కె.యం. ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అయోధ్య నగర్ లో తిరుపతమ్మ తల్లి ఆలయంలో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ తల్లి ఆలయ ధర్మకర్తలు అచ్చిబాబు, శరబయ్య, సుభాష్ నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిల్ కృష్ణ, తిరుపతమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ధనరాజ్, సురేష్, అరుణ్ గౌడ్, గౌరీ, కామేశ్వరరావు, బాలాజీ, జానకి, రామ్, ఏసుబాబు, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కమల ప్రసన్న వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్,కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ డివిజన్లోని శ్రీ కమల ప్రసన్న వెల్ఫేర్ అసోసియేషన్ ( %తీవస్త్ర.అశీ% : 3571) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . గత పాత కమిటీ కాల పరిమితి ఫిబ్రవరితో ముగియడంతో గత నెల అడక్ కమిటీ వేసుకొని 18 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. అనంతం కాలనీ కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు ఎలక్షన్ అధికారి జనార్ధన్ నేతృత్వంలో ఆదివారం సాయంత్రం కమలా ప్రసన్న నగర్ లోని కమిటీ హాల్లో జరిగిన సమావేశంలో ఎన్నికల నిర్వహణ అధికారులు నూతన కమిటీని ప్రకటించి నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను అందజేశారు. అధ్యక్షులుగా ఏ .శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా ఎస్. రమణారావు , ప్రధాన కార్యదర్శిగా ఎన్.బి చలమయ్య , కోశాధికారిగా జి. వెంకట రెడ్డి ,సహాయ కార్యదర్శిగా ఎం. కనక చంద్రం , కార్యనిర్వాహణ కార్యదర్శిగా ఎం శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన కాలనీ వాసులు వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పనకు కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం దుర్గాదేవి ఉత్సవాల భాగంగా నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.




పంజాగుట్ట పోలీస్ స్టేషన్ నూతన ఎస్. హెచ్.ఓ గా బాధ్యతలు స్వీకరించిన రామ కృష్ణ నీ సోమాజిగూడ డివిజన్ అధ్యక్షులు నారికల నరేష్ కుమార్, యన్ ఎస్. యూ ఐ. శ్రీనివాస్ , సుభాష్, రాజు యాదవ్, మనోహర్ లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు....
**సోమాజిగూడ /మేజర్ న్యూస్ :**

# బడుగుల ఆరాధ్య దైవం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ




హైదరాబాద్, మేజర్ న్యూస్: మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో చేనేత ముద్దుబిడ్డ, స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమ కారులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలు మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దుడుకు గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోలి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ రావు మాట్లాడుతూ చేనేత పద్మశాలి కులలే కాక బలహీన వర్గాల అభ్యునతి కోసం నిరంతరం కృషి చేస్తూ ఆదర్శ మంతమైన జీవితాన్ని కొనసాగించడమే కాక ఆనాడు నిజాం వ్యతిరేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొని నిజాం గుండెల్లో భయాన్ని సృష్టించిన వీర యోధుడుని, 96 సంవత్సరాల వయసులో ఉన్న తీవ్ర చలిని లెక్కచేయకుండా ఢిల్లీలో దీక్ష చేయడం జరిగిందని అటువంటి ఆదర్శ ఉద్యమకారున్ని స్ఫూర్తిగా ఉంచుకోవడం నేటి తరాల బాధ్యత కాబట్టి నేటి సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి ఎంతో అవసరం ఆ మార్గంలో ప్రయాణించాలని మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రయత్నం చేస్తుందని అలాగే బీసీ కులలో చైతన్యం, బీసీ భావజాల వ్యాప్తి జరగాలి అని దీనికి బీసీ కులలో ఉన్న మేధావులు, విద్యావేత్తలు ఉద్యోగులు ముందుకు రావాలి అని

- ఓయూ మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీరామదాసు రామచంద్రం
- బాపూజీ అమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారు
- మాస్ అధ్యక్షుడు కటకం నర్సింగ రావు

కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా ఓయూ మాజీ వైన్స్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీరామదాసు రామచంద్రం, మాస్ గౌరవాధ్యక్షులు, గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం గారు పూస నరసింహ, నేరెళ్ల దేవేందర్ జి, మాస్ సలహా మండలి సభ్యులు ప్రొఫెసర్ తడక యాదగిరి, హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ బురం శంకర్, తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోషిక యాదగిరి, రాష్ట్ర సచివాలయ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తిరందాసు యాదగిరి గారు, తెలంగాణ లెక్చరర్ ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి గౌడ్, లెక్చరర్ ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అమృతం మార్కండేయ, ఎల్.పి.టి మార్కెట్ అధ్యక్షులు కోమటి సత్యనారాయణ, హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్, ఫార్మా డి కంపెనీ యజమాని మిరియాల శేషయ్య, పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ గారు ఆఫీసర్ అసిస్టెంట్ స్టేట్ ఎలక్షన్ ఆఫీసర్ కుర్రే సత్యనారాయణ గారు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక, ఆర్టీసీ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న హరికిషన్, మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దవూర బ్రహ్మయ్య, కొంపోజు నరహరి చారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి శ్రీగాది కృష్ణయ్య , రాష్ట్ర అధికార ప్రతినిధులు ఆవుల వెంకట యాదవ్ మరియు, రాష్ట్ర కార్యదర్శి గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, సిలువేరు శంకర్ ప్రజాపతి, కోశాధికారి నాంపల్లి రవి ప్రజాపతి, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ మహంకాళి సదాశివుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోద లింగస్వామి గౌడ్, సుంచు శ్రీనివాస్, పద్మశాలి కుల సంఘం నేతలు మేధావులు విద్యావేత్తలు బీసీ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సామాజిక వేత్త, న్యాయవాది నర్రి స్వామికి సంగోలి రాయన్న జాతీయ అవార్డు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసామాజిక వేత్త, ప్రముఖ హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి కి సంగోలి రాయన్న జాతీయ అవార్గు దక్కింది. నగరంలోని త్యాగరాయ గానసభ వేదికపై జరిగిన సంగోలి రాయన్న క్రాంతి సేన, ఆర్కెఎల్ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సాంగోలి రాయన్న పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు నర్రి స్వామికి అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ సాంగోలి రాయన్నను స్ఫూర్తిగా తీసుకొని రాబోయ రోజుల్లో బడుగు బలహీనవర్గాలు రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాంగోలి రాయన్న క్రాంతి సేన నాయకుడు నగేష్ కురుమ మాట్లాడుతూ నర్రి స్వామి కురుమ రాష్ట్ర వ్యాప్తంగా అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్యాయవాదులకు రక్షణ చట్టాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, అందుకోసం జాతీయ పురస్కారం సంగోలి రాయన్న అవార్డు అందజేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్రృమంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, రిటైర్డ్ ఐఆర్ఎస్ ఆఫీసర్ బీరప్ప, ప్రముఖ సంఘ సేవకురాలు దుర్గాభవాని, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

# బిపి మండల్ చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలి

- బిపి మండల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి
- బిపి మండల్‌కు భారత రత్న ఇవ్వాలి
- మండల్ ఉద్యమం ద్వారానే బిసిల బ్రతుకుల్లో వెలుగులు వచ్చాయి
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్

వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిపి మండల్ జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బిసి రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బిసి సంఘాల నాయకులు, యాదవ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ మట్లాడుతూ బిసి రిజర్వేషన్ల పితామహుడు, బిపి మండల్‌కు భారతరత్న ఇవ్వాలన్నారు. బిపి మండల్ జయంతి, వర్ధంతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. మండల్ ఉద్యమం ద్వారానే బిసిల బ్రతుకుల్లో వెలుగులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా మండల్ పోరాటం చేయాలన్నారు. బిసిలు మండల్ ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, బిసి నాయకులు విజయ్‌కుమార్, లక్ష్మినారాయణయాదవ్, బిసి జన చైతన్య వేదిక



యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బోయిని మహేష యాదవ్, శివశంకర్ యాదవ్, పచ్చిపాల సుబ్బయ్య, సాయిలు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శేఖర్ యాదవ్, బిసి సంఘాల ప్రతినిధులు, పెద్దలు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సుష్మా సాయి నగర్ కాలనీలో ఘనంగా శ్రీ దేవీ శరన్నవ రాత్రోత్సవాలు

## ఆదివారం ప్రత్యేక హోమం - విశేషంగా హాజరైన భక్తులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం సుష్మా సాయినగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ భవనం వద్ద కాలనీ అధ్యక్షుడు గుత్తా లక్ష్మన్ రెడ్డి ఆద్వర్యంలో శ్రీ దేవీ శరన్నవ రాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం ప్రత్యేక హోమ కార్యక్రమం జరిగింది. భక్తులు విశేషంగా హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గుత్తా లక్ష్మన్‌రెడ్డి, పవన్, మహేందర్‌రెడ్డి దంపతులు, కాలనీవాసులు పాల్గొన్నారు. ప్రతి రోజు అమ్మ వారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా నిర్వాహకులు గుత్తా లక్ష్మన్‌రెడ్డి తెలిపారు.

## అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 127 డివిజన్ రంగారెడ్డి నగర్ లోని దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గోని భక్తులకు వడ్డించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, భాస్కర్ రావు, చలపతి, వాసంశెట్టి, వెంకటేశ్వరరావు, వాసంశెట్టి నాగార్జున, రాంబాబు, బాలాజీ, డివిజన్ కాంగ్రెస్ నాయకులు మోటే శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, జ్ఞానేశ్వర్ రెడ్డి, రాకేష్ రామగిరి, బస్తి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏడవ రోజు కౌశికి దేవిగా దుర్గ అమ్మవారు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజయదశమి మహెూత్సవంలో భాగంగా ఏడవ రోజు కౌశికి దేవిగా దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం నిజాంపేట్ లో వెలసిన పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు అద్భుతమైనటువంటి శ్రీ కౌశకి దేవి పాసుపతం హెూమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కౌశికి దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే రోగ రుగ్మతలు తొలగి, ఈతి బాధలు నివారణ అంకుటిత ప్రజ్ఞ కలుగునని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్ర రెడ్డి, బొర్రా అశోక్, కడియాల ఇందిరా, జగన్ యాదవ్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, కొలన్ లక్ష్మారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.



ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ లో దేవీ నవరాత్రుల సందర్భంగా జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏడవ రోజు పూజా కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ అమల దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ,పద్మమ్మ, కార్తీక్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్ ,చైతన్య రెడ్డి, సాయి రెడ్డి ,కిరణ్ యాదవ్, రంజిత్ గుప్తా ,అర్జున్ ,భావేష్ కుమార్, గోలు వంశీ లు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

సూర్య
www.suryaa.com
సోమవారం
29 సెప్టెంబర్ 2025

## దుర్గామాత పూజలలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28):దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో జయభేరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారిని మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పల్లపు శంకర్, కే లక్ష్మీనారాయణ ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయభేరి కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దుర్గామాత దీవెనలతో శ్రీరామ కాలనీ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడ హరికృష్ణ, మారుతి, జయభేరి యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్, గోవర్ధన్ రెడ్డి, భాస్కర్, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి ఉన్నారు.

## బంధువుల కుటుంబాన్ని పరామర్శ



కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 28):కందుకూరు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన అండె నర్సింహారెడ్డి కుటుంబాన్ని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరామర్శించారు.గత కొన్ని రోజులు ఆనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణిండంతో ఆదివారం అంత్యక్రియలు జరిపారు. వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అండెం అంజిరెడ్డి, కిషన్‌రెడ్డి,జనార్ధన్‌రెడ్డి, సత్తార్ వెంకట్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, పేట రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## యువజన సంఘం నూతన కమిటీ



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 28): మండలంలోని కందుకూరు గ్రామ మహారాజుల కాలనీ నవయుగ యువజన సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమ్మగల్ల ఉదయ్ కిరణ్, ఉపాధ్యక్షులు కోడిగంటి శ్రీకాంత్,కొమ్మగల్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శులు కె.రాకేష్, కోడిగంటి అనిల్,కోశాధికారి కొమ్మగల్ల గిరి, కార్యదర్శులు కె.ప్రవీణ్, కె. అనిల్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కృష్ణ,రాజు, విష్ణు, గిరి,కృష్ణ, చెన్నకేశవులు, మహి,పాండు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరుతున్న ముర్షధ్ ( మురళి)

### - బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:28): మండల పరిధిలోని ఎది ర గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి తన సొంత గూటికి చేరుతున్న ట్టు మండల బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. మురళి మాట్లాడుతూ నేను గతంలో బి జే పి పార్టీ తరపున చురుకుగా పని చేస్తున్న నని కొన్ని అనివార్య కారణాల వల్ల నేను ఈ మధ్య కాలంలో బి జే పి పార్టీ నీ వీడి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరానని ఆయన తెలిపారు. నన్ను ఎవ్వరూ బలవంతం చేయలేదని ఆయన తెలిపారు. నేను నా వెంబడి ఉన్న కార్యకర్తలతో మళ్లీ బి జే పి పార్టీ లో చేరుతున్నని మురళి తెలిపారు.

## రు 7.5 లక్షలతో డ్రైనేజీ పనులు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : బోరబండ లోని స్వరాజ్ నగర్ లో రు.7.5 లక్షల వ్యయంతో డ్రైనేజీ లైన్ కి సంబంధించిన పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ బోరబండ డివిజన్ %d% మాజీ డిప్యూటీ మేయర్ మొహమ్మద్ బాబా ఫసియుద్దీన్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ బాబు. అనంతరం స్వరాజ్ నగర్ లో పర్యటించడం పలు అభివృద్ధి పనులను అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారి అశోక్, బస్తీ అధ్యక్షులు రాజి, తలారి అనిల్, రజాక్, సత్యనారాయణ,రవి కుమార్, రవి వర్మ, గోపి, బాల రాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి



కొంపల్లి మేజర్ న్యూస్ : అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నిరుపేదలు జెంగలి బేతమ్మకు రూ.2,40,000, ఎడ్విన్ పింటోకి రూ.60,000 విలువ గల ఎల్వోసీ చెక్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆదివారం బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, మా నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు నవాబ్ భాయ్, కస్తూరి బాల్ రాజ్, సుంకరి చందు, శివ నాయక్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ కి ఘనస్వాగతం

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 28) : బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన ఇబ్రాం శేఖర్‌కి ఆదివారం తుర్క యంజాల్‌లో కార్యకర్తలు ఘన స్వాగతం పలి కారు. ఇబ్ర హీం పట్నంలోని భారత్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభకు వెళ్తూ తుర్కయంజాల్‌లో ఇబ్రాం శేఖర్ కాసేపు ఆగారు. బీఎస్పీ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు వద్దిగళ్ల బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బెహెన్ జీ కుమారి మాయావతి ఆశీస్సులతో తెలంగాణలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.బహుజనవాదులంతా ఏకమై, రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ స్టేట్ కో ఆర్డినేటర్ అంతర్‌సింగ్, స్టేట్ కో ఆర్డినేటర్ బాలయ్య, జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్, నాయకులు లపంగి రాజు, రమణ, శ్యామ్, రంజిత్, కుమార్, జానీ, సురేష్, రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం

మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 28) : ఇటీవల విద్యా రత్నా పురస్కార అవార్డు పొందిన తాళ్లపల్లి గూడ గ్రామానికి చెందిన డాక్టర్ సుంకె కోటప్ప భిక్షపతి దంపతులను వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం మండల అధ్యక్షుడు కొత్తూర్ల శేఖరప్ప, ప్రధాన కార్యదర్శి జక్క హరీష్ మాట్లాడుతూ.. డాక్టర్ భిక్షపతి విద్యారంగంలో నిరుపేద కుటుంబాలకు చెందిన అనేక మంది విద్యార్థులకు ఎన్నో సేవలు చేశారని, ఆయన సేవలను గుర్తించి విద్యారత్నా అవార్డు రావడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్‌లో భిక్షపతి సమాజానికి మరెన్నో విలువైన సేవలను అందించాలని ఆకాంక్షించారు.

## ఏ ఐ సి సి, (కె కె సి) నేషనల్ కో ఆర్డినేటర్ గా డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (కె కె సి) జాతీయ కో ఆర్డినేటర్ గా జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ కు చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి నియమితులైనారు. ఏ ఐ సీ సి జనరల్ సెక్రటరీ కె సి వేణుగోపాల్ ఆదేశాల మేరకు ఛైర్మెన్ ఉదిత్ రాజ్ (ఎం పి) డాక్టర్ రవి శేఖర్ రెడ్డి ని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు. ఈ సందర్భముగా డాక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## దేవి నవరాత్రులు సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 14వ డివిజన్ పరిధిలో సాయి బృందావనం ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నారు. అనంతరం దేవాలయ సభ్యులు శాలువాతో సత్కరించారు, అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 14 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బ శ్రీను, ఎన్ఎంసి యువజన విభాగ అధ్యక్షులు ప్రవీణ్, యువకులు చెన్న కేశవ్, కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళామణులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## మన దేశాభివృద్ధికై సేవలందించాలి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : యువత విదేశాల్లో విద్యనభ్యసించినా మన దేశాభివృద్ధికై సేవలందించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ ఫెయిర్ మౌంట్ స్ట్రీట్ నందు పటోళ్ళ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూని ప్లానెట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎంపీ ఈటెల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, ఆంధ్రప్రదేశ్ వైసీపీ నాయకులు బైరెడ్డి సందీప్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ విద్యపై రోజురోజుకు పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యా - ఉపాధి వైపుగా యువత దృష్టిసారిస్తున్నారని, మన దేశ యువత ఎక్కడ విద్యనభ్యసించినా మన దేశాభివృద్ధికై, యువతకు ఉపాధివైపుగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూని ప్లానెట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.